RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 281 | ఆదివారం 11 - 05 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## చల్లని కబురు.. నేటి నుంచి వరుసగా మూడు రోజులు తొలకరి జల్లులు..!



- ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.
- నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే దేశంలోకి ప్రవేశించనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

హైదరాబాద్, మే 10: తెలంగాణ రాష్ట్ర వాసులకు వాతావరణ కేంద్రం చల్లని కబురు చెప్పింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలతో ఎండల్లో అల్లాడిపోతున్న జనాలకు ఉపశమనం కలగనుంది. - మిగతా 2 లో

## మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి

# సీఎం రేవంత్ దూరం..

- మిస్ వరల్డ్ పోటీలపై భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ఎఫెక్ట్
- ఈ నేపథ్యంలో పోటీల ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలని సీఎం రేవంత్ నిర్ణయం



హైదరాబాద్: భారత్-పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ఎఫెక్ట్ ఇప్పుడు హైదరాబాద్‌లో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలపై పడింది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఇవాళ్టి నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా... ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున పోటీలకు తరలివచ్చిన అతిథులకు ఇవ్వాల్సిన డిన్నర్ పార్టీని కూడా క్యాన్సిల్ చేసుకున్నారు. ఇక, ఈ పోటీలు దేశానికి, అలాగే తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్నాయి. అయితే, భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయడం లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు అంటున్నాయి. - మిగతా 2 లో

## కేంద్రమంత్రి బండి సంజయ్‌కు తెలుగు విద్యార్థుల లేఖ



- జమ్మూ కశ్మీర్‌లో చదువుకుంటున్న విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.
- కేంద్రమంత్రి బండి సంజయ్‌కు తెలుగు విద్యార్థులు లేఖ రాశారు.
- దీంతో వెంటనే కేంద్రమంత్రి బండి సంజయ్ రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు.

## ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తాం

# పాక్‌స్థాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్

- దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని
- దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని అత్యున్నత స్థాయి సమావేశంలో కీలక నిర్ణయం
- భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని



పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు అంత ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. ఈ భారత క్షిపణులు శత్రువుల గుండెల్లో గుబులు పుట్టిస్తాయ్.. వీటి స్పెషల్ ఏంటంటే.. - మిగతా 2 లో

## ఆర్మీకి విరాళాల వెల్లువ..

# నెల జీతం ఇచ్చిన ఏపీ స్పీకర్



- యుద్ధంలో ప్రాణాలకు తెగించి మరీ పోరాడుతున్న ఇండియన్ ఆర్మీకి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి.
- తమ వంతు సాయంగా జాతీయ రక్షణ నిధికి విరాళాలు అందజేస్తున్నారు.
- దేశ సాయుధ దళాలు ఉగ్రవాద నిర్మూలనలో చూపిస్తున్న ధైర్యం ప్రతీ భారతీయునికి గర్వకారణమన్నారు.

భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఆర్మీకి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. సైనికులకు తమ వంతు సహాయం అందించేందుకు తెలుగు రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధులు - మిగతా 2 లో

## శత్రువుల గుండెల్లో

# గుబులు పుట్టిస్తాయ్..



- శత్రువులకు దడ పుట్టించే బలమైన ఆయుధ శక్తిని భారత్ కలిగి ఉంది.
- అత్యాధునిక సాంకేతికతతో అభివృద్ధి చేసిన బాలిస్టిక్ క్షిపణులు ఇప్పుడు దేశ రక్షణకు అస్త్రాలుగా మారాయి.
- పాకిస్తాన్ దాడులను భారత్ చాకచక్యంగా తిప్పికొడుతోంది.

భారత్, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఇరు దేశాల్లో కూడా దాడులు జరుగుతున్నాయి. ఇదే సమయంలో పాకిస్తాన్ దాడులను - మిగతా 2 లో

## భారత్-పాకిస్థాన్ మధ్య

# పెరుగుతున్న ఉద్రిక్తతలు



- వైమానిక శక్తి కీలక పాత్ర అంచనా.
- పాక్ -16 యుద్ధ విమానాల వినియోగంపై అమెరికా ఆంక్షలు
- కేవలం ఉగ్రవాద నిరోధానికే కేటాయింపు

ఢిల్లీ:భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో, - మిగతా 2 లో

# జగన్‌పై లోకేష్ ఫైర్

- కుట్టు మిషన్లకు సంబంధించి జగన్ చేసిన ఫేక్ ప్రచారంపై మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు.
- జనం సొమ్మును కాజేయాలనే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు.
- జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.
- శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను.
- ఇకనైన ఫేక్ ప్రచారాలు మానుకో అంటూ జగన్‌పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



అమరావతి, మే 10: ప్రభుత్వ సొమ్ముతో కుట్టుమిషన్లను కొని పసుపు రంగు వేసి అందిస్తున్నారంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ ఫైర్ అయ్యారు. ఫేక్ పార్టీ వైసీపీకి మంత్రి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీ హయాంలో జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. జనం సొమ్మును కాజేయాలనే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్యేగా లేని సమయంలో కూడా మంగళగిరి ప్రజలకు స్వయం ఉపాధికి ఆర్థిక సాయంతో చేయూతనందించానని.. - మిగతా 2 లో

## భారత్- పాక్

### యుద్ధంపై ట్రంప్ సంచలన ప్రకటన..



- కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటించారు.
- భారత్, పాక్ దేశాలకు మధ్యవర్తిత్వం వహించామన్ని..

ఢిల్లీ : భారత్-పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా.. న్యూఢిల్లీ, మే 10: భారత్-పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. - మిగతా 2 లో

## భారత్- పాక్ యుద్ధంపై
# ట్రంప్ సంచలన ప్రకటన..

కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా.. సంచలన పోస్ట్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. భారత్, పాక్ దేశాలకు మధ్యవర్తిత్వం వహించామని.. సుదీర్ఘ చర్చల తర్వాత తక్షణ కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధ విరమణకు భారత్, పాక్ అంగీకరించినందుకు సంతోషంగా ఉందన్నారు ట్రంప్.

### భీకర దాడులు..

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో.. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. పాక్ ప్రోద్బలంతోనే ఈ ఉగ్రదాడి జరిగిందని, ఇందుకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని భారత్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లో ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు చేసింది. ఈ దాడిలో 100 మంది వరకు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో టెర్రరిస్ట్ టాప్ లీడర్స్ కూడా ఉన్నట్లు తాజాగా భారత ప్రభుత్వం ప్రకటించింది.

### పాక్ ప్రతిదాడి.. భారత్ ఉగ్రరూపం..

ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ దాడి చేయడంలో పాకిస్థాన్ రెచ్చిపోయింది. భారత్‌లోని 15 నగరాలను టార్గెట్ చేస్తూ మిస్సైల్స్, డ్రోన్స్ వదిలింది. అయితే, భారత్ ఈ మిస్సైల్స్‌ను ధ్వంసం చేసింది. అయినప్పటికీ.. పాక్ తన బుద్ధి మార్చుకోకుండా అటాక్ చేయడంతో.. భారత్ ప్రతిదాడులకు పాల్పడింది. దీంతో హడలిపోయిన పాకిస్థాన్.. యుద్ధం ఆపేలా చూడాలంటూ అమెరికాతో కాళ్లబేరం సాగించింది. దీంతో కల్పించుకున్న అమెరికా.. భారత్, పాక్‌తో సంప్రదింపులు జరిపింది. కాల్పుల విరమణకు అంగీకరింపజేసింది. ఇదే విషయాన్ని తెలుపుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.

## ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తాం:
# పాక్‌స్థాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్

భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. అనంతరం నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది.

## ఈ భారత క్షిపణులు శుత్రువుల
# గుండెల్లో గుబులు పుట్టిస్తాయ్..

భారత్ చాకచక్యంగా తిప్పికొడుతోంది. ఈరోజు కూడా పాకిస్తాన్ చేసిన దాడులను భారత వైమానిక రక్షణ వ్యవస్థ ఈజీగా కూల్చి వేసింది. అందుకోసం భారత్ బాలిస్టిక్ క్షిపణులను ఉపయోగించింది. మే 8, 9 తేదీల్లో రాత్రి పాకిస్తాన్ డ్రోన్లు, క్షిపణులతో ఇండియాపై దాడులకు దిగగా, వీటిని భారత బాలిస్టిక్ క్షిపణులు అడ్డుకుని పేల్చేశాయి. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో పాకిస్తాన్ ప్రయోగించిన అబ్దాలి బాలిస్టిక్ క్షిపణిని భారత సైన్యం పేల్చి వేసింది. ఈ క్షిపణి పరిధి 180 నుంచి 200 కిలోమీటర్లు. భారత సైన్యం దగ్గర ఇలాంటివి అనేక బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయి. శత్రు దేశాల గుండెల్లో భయం కలిగించే ఈ క్షిపణులు, భారత్‌కు రణరంగంలో అగ్రగామిగా నిలుస్తున్నాయి. అయితే వీటి స్పెషల్ ఏంటి, ఎలా పనిచేస్తాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

### బాలిస్టిక్ క్షిపణులు అంటే ఏంటి

బాలిస్టిక్ క్షిపణులు రాకెట్ చోదక ఆయుధాలు. ఇవి దూరం నుంచి వచ్చే లక్ష్యాలను సులభంగా గుర్తించి పేల్చేస్తాయి. వీటిని అనేక ప్రాంతాల నుంచి కూడా ప్రయోగించుకోవచ్చు. అంటే నేల ఉపరితలం, విమానం, ఓడ, జలాంతర్గామి వంటి ప్రాంతాల నుంచి కూడా ఉపయోగించవచ్చు. సుదూర లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం, ??అధిక వేగం, పేలోడ్ సామర్థ్యం వంటి లక్షణాలతో బాలిస్టిక్ క్షిపణులు సిద్ధంగా ఉన్నాయి.

### ఇవి ఎలా పని చేస్తాయి

బాలిస్టిక్ క్షిపణి ప్రత్యేకత ఏమిటంటే ఇందులో అమర్చిన రాకెట్ ఇంజన్లు క్షిపణిని పైకి వేగవంతం చేసి అధిక వేగంతో తీసుకెళ్లడానికి శక్తిని ఉత్పత్తి చేస్తాయి. దీని తరువాత ఇంజిన్ ఆగిపోతుంది. క్షిపణి రెండో దశలోకి ప్రవేశిస్తుంది. ఈ సమయంలో అది ప్రధానంగా గురుత్వాకర్షణ ప్రభావంతో అంతరిక్షం గుండా దూసుకెళ్తుంది. చివరి దశలో అది మళ్లీ భూ వాతావరణంలోకి ప్రవేశించి దాని నిర్దేశిత లక్ష్యం వైపు చేరుకుంటుంది. ఈ క్రమంలో పరిధి ఆధారంగా బాలిస్టిక్ క్షిపణులు ప్రధానంగా ఐదు రకాలుగా ఉన్నాయి.

## భారత్-పాకిస్థాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు

ఏ దేశ వైమానిక శక్తి పైచేయి సాధిస్తుందనేది చర్చనీయాంశంగా మారింది. ఘర్షణ ఎలాంటి మలుపు తిరిగినా, వైమానిక దళాలదే కీలక పాత్ర అని రక్షణ నిపుణులు భావిస్తున్నారు.

### వైమానిక బలాల పోలిక, -16ల పరిమితులు

భారత వైమానిక దళం వద్ద 680కి పైగా యుద్ధ విమానాలుండగా, పాకిస్థాన్‌కు సుమారు 410 ఉన్నాయి. వీటిలో 75 అమెరికా తయారీ -16 ఫైటర్ జెట్‌లు. వీటిని భారత్‌పై ఉపయోగించరాదని అమెరికా గతంలోనే స్పష్టమైన ఆంక్షలు విధించింది. ఉగ్రవాద నిరోధక చర్యలకే ఇవి కేటాయించబడ్డాయి, ఇతర దేశాలతో సంప్రదాయ యుద్ధానికి కాదని అమెరికా స్పష్టంగా చెప్పింది. ఒకవేళ... ఈ ఎఫ్-16 జెట్ ఫైటర్లను భారత్ పై ఉపయోగిస్తే... పాక్ కు అమెరికా ఆ విమానాల విడిభాగాల సరఫరా, నిర్వహణ ఒప్పందాలు నిలిపివేస్తుంది. కాబట్టి పాక్ ఈ యుద్ధ విమానాల వినియోగంపై ఆచితూచి వ్యవహరించవచ్చు.

### పాకిస్థాన్ ప్రత్యామ్నాయాలు

-16లపై ఆంక్షల దృష్ట్యా, పాకిస్థాన్ చైనా నుంచి పొందిన విగోరస్ డ్రాగన్ విమానాలపై భారీ ఆశలు పెట్టుకుంది. ఇవి చైనాకు చెందిన అత్యంత అధునాతన లాంగ్-రేంజ్ ఎయిర్ టు ఎయిర్ -15 క్షిపణులను కలిగి ఉంటాయి. వేగం, పరిధి రీత్యా వీటిని భారత రఫేల్‌కు పోటీగా పాక్ భావిస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్ వద్ద 25 నుంచి 30 వరకు విమానాలున్నాయని, వీటితో పాటు -17 బ్లాక్ ఫైటర్లు కూడా ఆ దేశ వాయుసేనకు అందుబాటులో ఉన్నాయి.

## మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి
# సీఎం రేవంత్ దూరం..

అలాగే విమాన సర్వీసుల మార్పులు, రద్దుల ప్రభావం కూడా ఈ పోటీలపై ఉండనుంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 120 దేశాల నుంచి వచ్చే పోటీదారులకు, స్పాన్సర్లకు, అంతర్జాతీయ మీడియాకు పూర్తి స్థాయి భద్రత కల్పించడం అతిపెద్ద సవాలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని వ్యూహాత్మక ప్రదేశాలు, సాధారణ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వీరికి కూడా రక్షణ కల్పించాల్సి ఉంటుంది. మూడు వారాల పాటు ఇంత పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ అతిథులకు భద్రత కల్పించడం పోలీసు యంత్రాంగానికి పెనుభారంగా మారవచ్చు అనే వాదనలు వినిపిస్తున్నాయి.

## చల్లని కబురు.. నేటి నుంచి వరుసగా
# మూడు రోజులు తొలకరి జల్లులు..!

రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో నేటి నుంచి వరుసగా మూడు రోజులపాటు చిరుచల్లులు కురవనున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం శనివారం (మే 10) ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో వాతావరణ గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇక ఇవాళ కూడా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు ఈ సారి నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే దేశంలోకి ప్రవేశించనున్నట్లు వాతావరణ శాఖ ఈ రోజు వెల్లడించింది. ఎప్పుడూ జూన్ 1న కేరళను తాకే రుతుపవనాలు ఈ ఏడాది 4 రోజులు ముందుగానే ఎంట్రీ ఇవ్వనున్నాయి. దీంతో ఇప్పటికే మండే ఎండలతో అల్లాడిపోతున్న జనాలకు కాస్త ముందుగానే ఉపశమనం లభించినట్లైంది. పైగా ఈ ఏడాది సగటు కంటే కాస్త ఎక్కువగానే వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీంతో పంటలు కూడా సమృద్ధిగా పండి నిత్యవసరాల ధరలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అధిక పంటల దిగుబడితో ఏడాదంతా శుభ్రప్రదం కావాలని రైతులు కోరుకుంటున్నారు.


# ఆర్మీకి విరాళాల వెల్లువ.. నెల జీతం ఇచ్చిన ఏపీ స్పీకర్

మొదటి పేజి తరువాయి

తమ నెల జీతాన్ని ఆర్మీకి విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు. ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా ఈ విరాళాన్ని స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. దేశ సాయుధ దళాలు ఉగ్రవాద నిర్మూలనలో చూపిస్తున్న ధైర్యం ప్రతీ భారతీయునికి గర్వకారణమన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న జవాన్లకు తన వంతు సంఘీభావంగా, సైనికులకు బాసటగా తన నెల జీతం రూ.2,17,000/ జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేసినట్లు తెలిపారు. దేశ భద్రత కోసం సాయుధ దళాలు చేస్తున్న కృషి దేశ ప్రజలందరిలో జాతీయభావనను పెంపొందించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

జవాన్ల కోసం ప్రత్యేక పూజలు

మరోవైపు ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని.. ఇండియన్ ఆర్మీ క్షేమంగా ఉండాలంటూ రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దేవాలయాల్లో ఆర్మీ కోసం రాజకీయ నేతలు పూజలు చేస్తున్నారు. విశాఖలోని




మురళినగర్‌లో ఉన్న వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ప్రత్యేక పూజలు చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, భారత సైనికులు, ప్రజలు క్షేమంగా ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల్లో ఉన్న సైనికులకు శారీరక శక్తితో పాటు మనోధైర్యం ఇవ్వాలని ప్రత్యేక పూజలు చేశామన్నారు. భారత్ ఉగ్రవాదులపై దాడులు చేస్తుంటే పాకిస్థాన్ మన దేశ పౌరులపై దాడులు చేయడం అత్యంత హేయమని మండిపడ్డారు. ముష్కరులపై యుద్ధంలో భారత్ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

భారత్ విశ్వగురువుగా మారాలి: పాకా సత్యనారాయణ

ప్రధాని మోదీకి, వారి మంత్రివర్గానికి, సైన్యానికి ఖచ్చితమైన విజయం చేకూరాలని భీమవరం దేవాలయాల్లో పూజలు చేశామని ఎంపీ పాకా సత్యనారాయణ తెలిపారు. తీవ్రవాదాన్ని అణిచే ధర్మపోరాటంలో భారత్ తరపున ప్రపంచం మద్దతు తెలుపుతుందన్నారు. ఆధ్యాత్మిక శక్తి, దైవ బలం భారత్‌కు అందాలన్నారు. ముష్కరులు అంతా ఈ యుద్ధంలో నేలమట్టమై వారి స్థితి గతులు మారిపోవాలని తెలిపారు. ఈ ధర్మ యుద్ధంలో భారత్ విశ్వగురువుగా నిలబడాలని ఎంపీ పాకా సత్యనారాయణ ఆకాంక్షించారు. కడప జిల్లాలోని గండి ఆంజనేయస్వామి ఆలయంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్లు, బీజేపీ నాయకులు, ప్రజలు పూజలు చేశారు. యుద్ధంలో ప్రాణాలు కోల్పో యిన వీరజవాన్ల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని పూజలు చేశారు. పాకిస్థాన్‌తో తలపడుతున్న జవాన్లకు శక్తినివ్వాలని రిటైర్డ్ ఆర్మీ జవాన్లు ప్రత్యేక పూజలు చేశారు. యుద్ధంలో పాల్గొనడానికి మాజీ సైనికుల అవసరం వస్తే ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నామని రిటైర్డ్ జవాన్లు తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్.. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు తెలుగు విద్యార్థుల లేఖ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయామని.. తమను ఆదుకోవాలని, కశ్మీర్ నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు యూనివర్సిటీకి చెందిన ఏపీ, తెలంగాణ విద్యార్థులు ఇవాళ(శనివారం) లేఖ రాశారు.వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. జిల్లా కలెక్టర్, వర్సిటీ డీన్‌తో బండి సంజయ్ మాట్లాడారు. తక్షణమే సురక్షిత ప్రాంతానికి తరలించాలని బండి సంజయ్ కోరారు. ఏపీ, తెలంగాణకు చెందిన 23 మంది విద్యార్థులను జమ్మూకశ్మీర్ యంత్రాంగం తరలిస్తున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో జమ్మూ కశ్మీర్ లోని యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయి ఆందోళనకు గురవుతున్న తెలుగు విద్యార్థులను జమ్మకశ్మీర్ అధికార యంత్రాంగం సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమైంది. తెలంగాణ, ఏపీకి చెందిన మొత్తం 23 మంది విద్యార్థులు కశ్మీర్ యుద్ధ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జమ్మూ కశ్మీర్ లోని షేర్-ఇ-కాశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం )లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 23 మంది తెలుగు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గత కొద్దిరోజులుగా పాకిస్తాన్ డ్రోన్ల సాయంతో, క్షిపణులతో కశ్మీర్‌లోని ప్రజలు నివసిస్తున్న ఇళ్లు, ప్రభుత్వ




కార్యాలయాలు, ఆర్మీ శిబిరాలపై దాడి చేస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలంతా తీవ్రమైన భయాందోళనల్లో ఉన్నారు. ఎప్పుడు ఏమవుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీనికితోడు అక్కడి ఎయిర్ పోర్టులు మూసివేయడంతో అక్కడ చదువుకుంటున్న తెలుగు విద్యార్థులు బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో తమ దుస్థితిని వివరిస్తూ 23 మంది తెలుగు విద్యార్థులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు లేఖ రాశారు.

పరిస్థితి భయానకంగా ఉంది.. సాయం చేయండి...

'మేము యుద్ధ ప్రాంతంలో చిక్కుకుని ఉన్నాం. మేం చదువుకునే విశ్వవిద్యాలయాల్లోనే ఉన్నప్పటికీ ఇక్కడి పరిస్థితి వేగంగా దిగజారిపోతోంది. పరిస్థితి భయానకంగా ఉంది. విమాన సేవలు నిలిపివేయడంతో మేము జమ్మూ కశ్మీర్ నుంచి బయటకు వెళ్లలేకపోతున్నాం. ఈ ప్రమాదకర ప్రాంతం నుంచి మమ్మల్ని తక్షణమే తరలించి ఆదుకోండి' అని విద్యార్థులు అభ్యర్థించారు. ఆ లేఖను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత జిల్లా కలెక్టర్, %ూఖఖూూు% వర్సిటీ డీన్‌లతో మాట్లాడి తెలుగు విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచనతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం 23 మంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టింది.

# ఇకనైనా ఫేక్ ప్రచారాలు మానుకో.. జగన్‌పై లోకేష్ ఫైర్

మొదటి పేజి తరువాయి

అందంతా తన సొంత నిధులతో చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇకనైన ఫేక్ ప్రచారాలు మానుకో అంటూ జగన్‌పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

### లోకేష్ ట్వీట్ ఇదే..

'జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లు ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో




చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాది మందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చాము. ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను' అని చెప్పుకొచ్చారు. 'మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022,జూన్20న ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటి వరకూ 43 బ్యాచుల్లో 2226 మంది శిక్షణ పూర్ తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023, ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచుల్లో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచుల్లో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటి వరకూ 3508 మందికి శిక్షణ పూర్ తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం. ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే...శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం. ఇకనైనా ఫేక్ ప్రచారాలు మానుకోవాలి' మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

## పాకిస్తాన్ మనపై యుద్ధానికి తలపడితే..
# మరోసారి కొత్త దేశం అవతరిస్తుందా?

భారత దేశ సైనిక పటిమకు, వ్యూహానికి అద్దం పట్టింది మే 6 అర్ధరాత్రి 1.05 నుండి 1.30 ని. ల వరకు భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్. ఎవరు ఊహించని విధంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, ఖచ్చితమైన లక్ష్య ఛేదనతో, పాకిస్తాన్ పౌరులకు, సైనిక స్థావ రాలకు ఎటువంటి నష్టం కలుగకుండా, అంత ర్జాతీయ సరిహ ద్దు అతిక్రమించకుండా ఏకంగా తొమ్మిది ఉగ్ర కేంద్రాలను భారత్ ధ్వంసం చేసి, వంద మందికి పైగా ఉగ్రవాదులను నిర్జించి పహెల్గాం అమరులకు నివాళులు అర్పించింది.

భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత మొట్ట మొదటి సారిగా ఉగ్రవాద సంస్థలకు పాకిస్తాన్ స్వర్గధామంగా మారిం దనే విషయాన్ని ప్రపంచ దేశాలకు ఆధారాలతో తెలియజెప్పి వారి మద్దతును పొందడంలో భారత్ సఫలీకృతం అయింది. ప్రధాని మోడీ, విదేశాంగ మంత్రి జయశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇతర అధికారులు నిరంతరం వివి ధ దేశాలతో జరిపిన సంప్రదింపులు సత్ఫలితాలు ఇచ్చాయి. పాకిస్తాన్ కోరి మరీ పెట్టించుకున్న భద్రతా మండలి సమావేశంలో తనకు మిత్ర దేశమైన చైనాతో సహా ఒక్క దేశం కూడా వారికి మద్దతుగా నిలవలేదంటే అది దౌత్యపరంగా భారత్ సాధించిన అద్భుత విజయంగా భావించాలి.

### సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..

1947లో దేశ విభజన జరిగి భారత్, పాకిస్తాన్ దేశాలుగా ఏర్పడినప్పటి నుండి పాకిస్తాన్ భారతదేశాన్ని ఏదో విధంగా ఇబ్బంది పెడుతూనే ఉంది. దేశ విభజన జరిగిన ఏడాదే ట్రైబల్ మిలిటెంట్ల ముసుగులో పాకిస్తాన్ ఆర్మీ కశ్మీరులో కొంత భాగాన్ని ఆక్రమించుకుని పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ పేరుతో తమ ఆధీనంలో ఉంచుకుంది. 1965లో భారత్ పాక్ యుద్ధం, 1971 బంగ్లాదేశ్ విమోచన పోరాటం, 1999లో జరిగిన కార్గిల్ (ఆపరేషన్ విజయ్) యుద్ధాలలో అవమానకరమైన ఓటములను చవి చూసిన తదుపరి ప్రత్యక్ష పోరాటానికి బదులుగా సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్స హిస్తూ, భారత్ పైకి ఉగ్రమూకలను ఉసిగొల్పుతూ దాయాది దేశం ప్రచ్ఛన్న యుద్ధానికి పాల్పడడం అలవాటుగా మార్చు కుంది. కశ్మీర్‌కు ప్రధాన ఆదాయ వనరైన పర్యాటక రంగాన్ని దెబ్బతీసి తద్వారా స్థానిక యువతకు ఉపాధి లభ్యం కాకుండా చేసి వారిని ఉగ్రవాదం వైపు ఆకర్షించాలనే దుర్లక్ష్యంతో ఏప్రిల్ 22న పహెల్గాంలో మత ప్రాతిపదికతో ఉగ్రదాడి జరిగింది. అయితే క్లిష్ట సమయంలో అత్యంత చాకచక్యంగా భారత ప్రభుత్వం చేపట్టిన దౌత్యం, ప్రత్యర్థిని ఆర్థిక దిగ్బంధనం చేసింది.

ఈ మహిళలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకం!

### అష్ట దిగ్బంధనం

సిందూర్ పేరు నుంచి ఉగ్ర లక్ష్యాలను నిర్మూలించే వరకు ఆపరేషన్ సిందూర్ అనేక ప్రత్యేకతలు కలిగి ఉంది. పుల్వామా దాడి అనంతరం భారత ప్రభుత్వం సింధు జలాల ఒప్పందాన్ని నిలిపి వేయడం, పాకిస్తాన్ సరిహద్దులను మూసివేయడం, సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తానీ జాతీయులు భారతదేశంలోకి ప్రవేశించకుండా నిషేధించడం వంటి అనేక నిర్ణయాత్మక చర్యలను అమలు చేసింది. పాకిస్తాన్ వ్యవసాయ రంగానికి, ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైన సింధు జలాలను ఆపాలని భారత్ తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్‌కు ఆశనిపాతం వంటిది. ఒప్పందం కుదిరిన తర్వాత ఎప్పుడూ సింధూ జలాల పంపిణీ ఆపడం జరగలేదు. పాకిస్తాన్ ప్రభుత్వం ఊహకు అందని విధంగా ప్రధాని మోడీ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల దాయాది దేశ ప్రజలలో పాలకులపై అసహనం ఏర్పడే అవకాశం ఉంది. సింధు జలాల విషయంలో బిలావల్ భుట్టో చేసిన ఆడంబర ఆర్తనాదాలకు కారణమిదే.

### పీవోకే స్వాధీనం తప్పదా?

ఆధునిక యుద్ధంలో మనదే ఆధిపత్యం

మన సైనిక బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఎల్.ఓ.సి నుండి 6-100 కి.మీ పరిధిలో ఉన్న భవల్పూర్ జిల్లాలోని మార్కాజ్ సుభాన్ అల్లా, మార్కాజ్ తైబా ( ముర్దిక్), సియాల్ కోటలోని మెహ్మూనాజోయా, సర్జాల్ ఉగ్ర శిబిరాలను కూల్చేశాం. భారత అమ్ములపొదిలో ఉన్న అత్యాధునిక ఆయుధాలైన స్కాల్స్ క్షిపణులు, హ్యామర్ బాంబులు, కమకాజీ డ్రోన్లతో విలయాన్ని పాకిస్తాన్ కు పరిచయం చేశాం. గతంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రదాడులకు ప్రతీకారంగా భారత్ దాడులు చేసినా అవి పీవోకే, ఎల్.ఓ.సి సమీప ప్రాంతాలకే పరిమితం అయ్యాయి. కానీ బంగ్లాదేశ్ విమోచన యుద్ధం తర్వాత మొదటి సారిగా ఎల్.ఓ.సికి 100 కి.మీ దూరంలో పాకిస్తాన్‌లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పంజాబ్ ప్రావిన్స్‌లోని బహువాల్పూరులో ఉన్న ఉగ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు, ఉగ్రవాద శిక్షణా కేంద్రాన్ని భారత సైన్యం ధ్వంసం చేసింది. ఈ ప్రదేశానికి సమీపంలోనే ఉన్న పాకిస్తాన్ ఆర్మీ రెజిమెంటల్ సెంటర్లకు చిక్కకుండా, వాటికి ఏటువంటి నష్టం కలిగించకుండా దాడిని నిర్వహించగలగడం ఆధునిక యుద్ధంలో భారత ఆధిపత్యానికి నిదర్శనం.

పహెల్గాం దాడిపై బదులిచ్చే రక్షణ హక్కు భారత్‌కు ఉందని ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయి. భారత్ సైన్యం కేవలం ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేసింది కానీ సైనిక స్థావరాలపై దాడి చేయలేదు. ఇప్పుడు పాకిస్తాన్ పని అడకత్తెరలో పోక చెక్కలా మారింది. భారత్ యుద్ధం మొదలెట్టిందని చెప్పడానికి వీలు లేదు. అదే సమయంలో తమ భూభాగంపై దాడి చేసి ఉగ్ర శిబిరాలను నాశనం చేసిన నిజాన్ని జీర్ణించుకోలేదు. ప్రతీకార చర్యలు మొదలెడితే పూర్తి స్థాయి యుద్ధానికి తలపడిన నింద పాకిస్తాన్ భరించాలి. ఏ విధమైన చర్యలు తీసుకోకపోతే సైన్యంలో అసంతృప్తి రాజుకుంటుంది. ఒకవేళ యుద్ధానికి తలపడితే భారత దేశ సైనిక బలాన్ని తట్టుకునే సామర్థ్యం, యుద్ధం కొనసాగించే ఆర్థిక బలం దివాళా అంచున ఉన్న పాకిస్తాన్ దేశానికి లేదు. ఈ విజ్ఞత కోల్పోయి పాకిస్తాన్ పూర్తిస్థాయి యుద్ధానికి తెగిస్తే ఆపరేషన్ సిందూర్ వలన బలూచిస్తాన్ దేశం అవతరించడమే కాకుండా, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో అంత ర్భాగం అయ్యే అవకాశం సంభవించవచ్చు. జనరల్ నరవనే పేర్కొన్నట్లు "పిక్చర్ అభీ బాకీ హై".

# చండూర్ అభివృద్ధిని అణచిన రాజగోపాల్ రెడ్డి

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి





**చండూరు, మే 9, తెలంగాణ సేన :** అసత్యపు హామీలతో, అబద్ధపు మాటలతో గెలిచిన స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చండూరు అభివృద్ధిని పూర్తిగా అణిచివేశారని మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం చండూరులో విస్తృతంగా పర్యటించి తన హయాంలో ప్రారంభించిన సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం పూర్తిగా అభివృద్ధిలో నుంచి వెనక్కి వెళ్తోందికి రాజగోపాల్ రెడ్డి గారి నిర్లక్ష్యం ప్రధాన కారణమని ధ్వజమెత్తారు:

**కుంటలు తలపిస్తున్న రోడ్లు :** చండూర్ మున్సిపాలిటీ రోడ్లు పూర్తిగా గోతులపాలై ప్రజలకు ప్రమాదకరంగా మారాయి.ఇది రాజగోపాల్ రెడ్డి పరిపాలనలో అభివృద్ధిపై పూర్తిగా ఆసక్తి లేని ఉదాహరణ అని అన్నారు.

**మధ్యలో ఆపేసిన డ్రైనేజీ పనులు :** పూర్తి చేయాల్సిన డ్రైనేజీ పనులు అర్ధాంతరంగా ఆపేయడం వల్ల మురుగు నీటితో జనజీవనం అయోమయంగా మారింది.రాజగోపాల్ రెడ్డి అజ్ఞానం వల్లే ఈ పని పూర్తి కాలేదని తీవ్రంగా వ్యాఖ్యానించారు.

**మరమ్మత్తులు చేయని రోడ్లు :** పాత రోడ్లు పూర్తిగా ధ్వంసమై మిగిలినా మరమ్మతులకు పట్టించుకోలేదు.ఇది ప్రజల పట్ల రాజగోపాల్ రెడ్డి చూపిన నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

**సగం రోడ్డుతో ఆగిపోయిన పనులు :** అనేక చోట్ల రోడ్డు పనులు ప్రారంభించి, మధ్యలో ఆపేయడం వల్ల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.ఇది రాజగోపాల్ రెడ్డి పాలనలో భాద్యతా రాహిత్యాన్ని స్పష్టంగా చూపుతోంది అని మండిపడ్డారు.

**తూకం లేని ధాన్యం కొనుగోళ్లు :** రైతుల నుంచి ధాన్యం తీసుకుంటూ సరైన తూకం లేకపోవడం వల్ల వారు నష్టపోతున్నారు.ఇది రాజగోపాల్ రెడ్డి వ్యవసాయంపై నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది అన్నారు.

**కార్యకర్తలపై అక్రమ కేసులు :** సామాన్య కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించడం రాజ్యాంగ విరుద్ధం.ఇది రాజగోపాల్ రెడ్డి నాయకత్వపు అసహనాన్ని, ప్రజాస్వామ్యానికి ముప్పుగా నిలుస్తున్న తత్వాన్ని చూపుతోంది అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**చండూర్ ని రెవెన్యూ డివిజన్ చేసిన ఘనత :** తానే చండూర్ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా మార్చినట్టు గుర్తుచేశారు.కానీ, రాజగోపాల్ రెడ్డి ఆ కృషిని కొనసాగించకుండా పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కర్ణాటక వెంకటేశం, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, కొత్తపాటి సతీష్, మాజీ కౌన్సిలర్లు అన్నేపర్తి శేఖర్, కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, బిఆర్ఎస్ నాయకులు బొడ్డు సతీష్, ఉజ్జిని అనిల్ రావు, కురుపాటి సుదర్శన్, మాధగోనీ వెంకటేశం, సంఘెపు సువర్ణ, పెందోట వెంకటయ్య, నందికొండ నర్సిరెడ్డి, గుండమల్ల వెంకటేశం, మెండు వెంకటరెడ్డి, బేరే చంద్రశేఖర్, ఇరిగి గురునాథం, కడారి సత్తయ్య, పర్సనబోయిన పాండు, ఇరిగి రామన్న,

**రూ.30 కోట్లతో అభివృద్ధి :** తన ఎమ్మెల్యే కాలంలో ?30 కోట్లతో చండూర్ కి మౌలిక వసతులు కల్పించామని చెప్పారు.అయితే రాజగోపాల్ రెడ్డి ఒక్క రూపాయి అభివృద్ధి కూడా చేయలేదని ఘాటుగా అన్నారు.

**మాల్ మల్లెపల్లి రోడ్డును అర్ధాంతరంగా ఆపేసిన ఘటన :** తానే ప్రారంభించిన రోడ్డును సగం వరకే చేసి, మిగిలిన పనులను బిల్లులు ఇవ్వకుండా ఆపేశారు.ఇది రాజగోపాల్ రెడ్డి అభివృద్ధిపై ఆసక్తిలేని మరో ఉదాహరణ అని స్పష్టంగా చెప్పారు.

**చండూర్ మున్సిపాలిటీని తానే రూపొందించానని :** మున్సిపాలిటీగా చండూర్ ను గుర్తించించి, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశానని గుర్తు చేశారు.కానీ రాజగోపాల్ రెడ్డి ఆ వ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు.

**అభివృద్ధిపై ఆయనకు సోయి లేదు :** రాజగోపాల్ రెడ్డి గొప్పలు చెప్పడంలో ముందుంటారని, అభివృద్ధి కోసం మాత్రం ఏ చర్యా తీసుకోలేదన్నారు.ప్రజలు మాటలు కాదు, పనులు చూస్తారు. ఈ విషయంలో రాజగోపాల్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని తేల్చి చెప్పారు.

**రైతుబంధు లేని పరిస్థితి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకున్న రైతుబంధు అమలు చకచకా జరగడం లేదు.కానీ, రాజగోపాల్ రెడ్డి ఈ అంశంపై నోరెత్తకుండా, రైతుల కష్టాలను విస్మరించి నిశ్చలంగా ఉన్నారు అని విరుచుకుపడ్డారు.

**రైతు భీమా లేదు :** రైతు మృతి చెందితే తక్షణ సాయం అందే రైతు భీమా నిర్లిప్తంగా నిలిచిపోయింది.ఇది రైతుల పట్ల రాజగోపాల్ రెడ్డి గారి నిర్లక్ష్యాన్ని సూటిగా చూపిస్తోంది అని అన్నారు.

**"హీరో"లా నటించడమే పని :** "పక్కన నలుగురిని పెట్టుకుని హీరోలా నటిస్తారు గానీ, ప్రజల నష్టాలను పట్టించుకోరు" అని వ్యాఖ్యానించారు.ఇది ప్రచారకే పరిమితమైన రాజగోపాల్ రెడ్డి నేతృత్వానికి నిదర్శనం అన్నారు.

**మంత్రిగా వాళ్ళ అన్న ఉన్నా పనులే లేవు :** "వల్లన్న %=ఒడీ% మినిస్టర్ అంటారు కానీ, ఒక్క రోడ్డే చేయించలేరు" అని విమర్శించారు.ప్రజల అవసరాలను పూర్తిగా విస్మరించిన నాయకుడిగా రాజగోపాల్ రెడ్డి నిలిచారన్నారు.

**నేను మినిస్టర్ కాకుండానే అభివృద్ధి చేశా :** "నాకు మినిస్టర్ పదవి లేకపోయినా, నియోజకవర్గానికి ?600 కోట్లు తెచ్చి అభివృద్ధి చేశా" అన్నారు.ఇది నిజమైన ప్రజానాయకుని తత్వం, రాజగోపాల్ రెడ్డి మాత్రం పదవి ఉన్నా పని చేయలేదని ధ్వజమెత్తారు.

**అవినీతిలో ప్రభుత్వం నెంబర్ వన్ :** ప్రస్తుత ప్రభుత్వం పాలనలో అవినీతి రాజ్యమేలుతోందని విమర్శించారు.ఇది ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్న ప్రభుత్వానికి నిదర్శనమని తీవ్రంగా వ్యాఖ్యానించారు.

**నిర్లక్ష్యంలో రాజగోపాల్ రెడ్డి నెంబర్ వన్ :** అభివృద్ధి పనులపై, ప్రజల సమస్యలపై పూర్తి నిర్లక్ష్యం రాజగోపాల్ రెడ్డి గారి ప్రత్యేకతగా మారిందన్నారు.ప్రజలకు అవసరం ఉన్నప్పుడు కనిపించరు, ప్రచారం కోసం మాత్రమే వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి కర్ణాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, కొత్తపాటి సతీష్, మాజీ కౌన్సిలర్లు అన్నేపర్తి శేఖర్, కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, బిఆర్ఎస్ నాయకులు బొడ్డు సతీష్, ఉజ్జిని అనిల్ రావు, కురుపాటి సుదర్శన్, మాధగోనీ వెంకటేశం, సంఘెపు సువర్ణ, పెందోట వెంకటయ్య, నందికొండ నర్సిరెడ్డి, గుండమల్ల వెంకటేశం, తేలుకుంట్ల జానయ్య, గోపిడి వెంకటరెడ్డి, మెండు వెంకటరెడ్డి, బేరే చంద్రశేఖర్, ఇరిగి గురునాథం, కడారి సత్తయ్య, పర్సనబోయిన పాండు, ఇరిగి రామన్న, పున్న సైదులు, వెంకటాచారి, రాఘవ రాజు, కావాలి ప్రసాద్, దోటి శ్రీనివాసులు, బొమ్మరబోయిన వెంకటేశం, ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు, గాలింక రాంబాబు, హరినాధరావు, తదితరులు ఉన్నారు.

# బి సి మేలు కోలుపు రథ యాత్ర

**ప్రతి పల్లెలో బీసీల జెండాను ఎగురవేస్తాామ**
**బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు**
**జక్కని సంజయ్ కుమార్ వెల్లడి**



**తెలంగాణ సేన :** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీ మేలు కోలుపు రథ యాత్ర ఈ రోజు జన్నారం మండలానికి చేరుకున్నది, జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా నినాదంతో బీసీ మేల్కొపు రథ యాత్ర జన్నారం మండలానికి చేరుకున్నది, స్థానిక జ్యోతి గార్డెన్ లో సమావేశమై అనంతరం బైక్ ర్యాలీగా జయ శంకర్ చౌరస్తా వద్దకు ర్యాలీ నిర్వహించి అనంతరం సభ కార్యక్రమం నిర్వహించారు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్పూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు.ఈ యాత్రకు స్థానిక కోడూరి చంద్రయ్య, కడార్ల నర్సయ్య, ఆడేపు లక్ష్మీనారాయణ, గూడ అశోక్, ముల భాస్కర్ గౌడ్, బాల్లల నర్స గౌడ్ తదితరులు స్వాగతం పలుకగా కోడూరి చంద్రయ్య అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు, ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, కార్యదర్శి జినుకల లక్ష్మన్ రావు, నామాని అర్జున్, స్థానిక కుల సంఘాల నాయకులు సుంకట పోశెట్టి, దళిత సంఘం మండల అధ్యక్షులు భారత్ కుమార్, పోడేటి సతీష్, కుంట మహేష్, ఒడ్డపల్లి మనోహర్, గుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ప్లాట్లను కాంగ్రెస్ కార్పొరేటర్ అనుచరుడు అవినీతి







**తెలంగాణ సేన :** జూబ్లీహిల్స్ రహమత్ నగర్ డివిజన్ తెలంగాణ సేన న్యూస్: కమలానగర్ లీడర్ గా డివిజన్ నాయకుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కార్పొరేటర్ అనుచరుడు పల్లె సాయిలు గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ గృహాలను అనధికారికంగా తాళాలు పగలగొట్టి (310) నెంబర్ ఇంటిని రెంటుకిస్తున్న నాయకుడు ఇదే డబల్ బెడ్ రూమ్ లో కింద ఉన్న సెంటర్ తాళాలను పగలగొట్టి అతనికున్న టెంట్ హౌస్ షాపును రన్ చేస్తున్నాడు ఇతనిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని కమలానగర్ వాసులు వేడుకుంటున్నారు.అక్కడ జరుగుతున్న అవినీతి పై మూడవసారి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కు స్థానికులు ఫిర్యాదు చేశారు. గతంలో కొన్ని ప్లాట్లు ఇచ్చారు. ఇంకా మిగిలి ఉన్న ప్లాట్లను లబ్దిదారులను గుర్తించకుండా, ఎవరికి ఇవ్వకుండా హైదరాబాద్ జిల్లా కలెక్టర్, ఖైరతాబాద్ ఎమ్మార్వో ఆలస్యం చేస్తున్నారని స్థానికులు అరోపిస్తున్నారు. అక్కడ బస్తీ నాయకులుగా చెప్పుకునే పల్లె సాయిలు అనే ఒక వ్యక్తి మిగిలి ఉన్న ప్లాట్లను బయటి వారికి కిరాయికి ఇస్తున్నారు. ఈ విషయంపై అపార్ట్మెంట్ వాసులు నిలదీయగా బూతులు తిడుతూ, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి తనని ఎవరూ ఏమీ చేయలేరని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాని తెలిపారు. అపార్ట్మెంట్లలో 9 షట్టర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఆరు షట్టర్లనుపై ఒక లీడర్ గా వారి సొంత పనులకు వినియోగించుకుంటున్నారు. తొమ్మిది షాపులను కిరాయికి ఇస్తే ఆ డబ్బుతో అపార్ట్మెంట్లు మెయింటెనెన్స్ కీ ఉపయోగపడుతుంది. అని గతంలో ఒక్కొక్కరి వద్ద రూ. వెయ్యి రూపాయలు చొప్పున 80 వేలు వసూలు చేసి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తీసుకొని మోసం చేసి ఆ డబ్బు వాడుకున్నారు. గత పదేండ్ల నుంచి బస్తీలో ఎన్నికలు పెట్టకుండా, వ్యక్తి లీడర్గా చెప్పుకుంటూ, సాయిలు అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడు. అపార్ట్మెంట్లో లిఫ్ట్ పనిచేయట్లేదు, సరిగా నీరు అందించటలేదని, ఈ , ఇప్పటికైనా అధికారులు స్పందించి కమలానగర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ నివాసాలలో సమస్యలు లేకుండా చూడాలని, 20 మంది సంతకాలతో కూడిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కి స్థానికులు వినతి పత్రాన్ని ఇచ్చారు.

# పొదుపు సంఘం 31వ వార్షికోత్సవం

**ప్రతి మహిళా పొదుపులో కృషి చేయాలి లింగాల శ్రీదేవి**






**నర్సంపేట తెలంగాణ సేన :** స్థానిక నర్సంపేట పట్టణం యందు నెహ్రూ నగర్ 8వ వార్డు నందు కళాభారతి మహిళా పొదుపు సంఘం నెహ్రూ నగర్ కార్యాలయం ఆధ్వర్యంలో అధ్యక్షులు మైస వసంతకుమారి 31వ వార్షిక మహోత్సవం నిర్వహించగా సభ్యులు 592 మంది మహిళలు ఉండగా ముఖ్య అతిథులుగా సమితి అధ్యక్షులు లింగాల శ్రీదేవి ఉపాధ్యక్షులు పోవు రమాదేవిలు పాల్గొనగా సకృతి సాగర సంగం సృష్టికర్తలు శ్రీమతి శశి రాజా గోపాలన్ కీర్తిశేషులు శ్రీమతి డిపి ఇందిరా కీర్తిశేషులు డిపి వసుంధర ఇలా చిత్రపటాలకు పుష్పాలు టెంకాయలు జ్యోతులు వెలిగిస్తూ సకృషి సహకార పాటతో ప్రతి మహిళ యందు పొదుపు చైతన్యం వెలుగుపరుస్తూ గతంలో చనిపోయిన సభ్యులకు ఒక నిమిషం మౌనం పాటించగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంఘంలో ప్రతి మహిళ సభ్యురాలు పొదుపు అప్పులు, సకాలంలో నియమ నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణ పద్ధతిలో సంఘానికి చెల్లిస్తూ సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అప్పు తీసుకున్న మహిళతో నలుగురు సభ్యులు పూర్తి బాధ్యతగా అప్పు సంఘానికి చెల్లె విధంగా చూస్తూ నియమ నిబంధనలు గుర్తు చేశారు స ం ఘ ం ల ో మార్గదర్శకు లుగా 60 సంవత్సరాలు పూర్తి చేసుకుని రావుల సుశీల గుర్రపు అరుణకు సమితి నుండి సంఘం లావాదేవీలు సరి చేయగా అధ్యక్షులు పాలక వర్గం చేతుల మీదుగా శాలువా పుష్పగుచ్చలతో సన్మానిస్తూ నగదు అప్పజెప్పడం జరిగింది తదుపరి ఎన్నికల అధికారి వలస శారద సమక్షంలో ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఆవుల విజయలక్ష్మి ఉపాధ్యక్షులుగా కాజీపేట అనిత ఎన్నుకోబడడం అభినందిస్తూ సంఘంలో రెండు కోట్ల 50 లక్షల 25 వేల 322 రూపాయలు సంఘనిదిగా ఉండగా సభ్యులను అభినందిస్తూ సంఘం ముందు ముందు ఇంకా అభివృద్ధి బాటలో ఉండాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు మైస వసంత కుమారి ఆవుల విజయలక్ష్మి కాజీపేట అనిత బండారి అనిత మంద అనిత ఆకారపు మంజుల ముత్యం కవిత ధాన్యం పద్మావతి దూలం సుజాత కొత్త సింధూర జట్టబోయిన సరిత ఘణకులు మల్లెల సుభాషిని వంగపండ్ల కృష్ణవేణి అతిథులుగా ఇతర సంఘాల అధ్యక్షులు ఘనకులు శ్రీదేవి రమాదేవి శారదా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి జన్మదిన వేడుకలు

**రక్త దానం చేసిన నాయకులు**





**భైంసా, మే10 (తెలంగాణ సేన న్యూస్) :** మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలచారి జన్మదిన వేడుకలను శనివారం అయన అభిమానులు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. జన్మదినం సందర్భంగా భైంసా ఏరియా ఆసుపత్రి లో పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టి, రక్త దానం చేశారు. కేంద్ర, రాష్ట్ర మంత్రి, ఎంపిగా, ముధోల్ ఎమ్మెల్యే గా ఉమ్మడి జిల్లా కు విశేష సేవలు అందించారన్నారు. ఉమ్మడి జిల్లాలో చక్రం తిప్పి ఎందరో నాయకులను తయారు చేసిన ఘనత అయనదేనన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి గనుక అయన కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభిమానులు ఉన్నారన్నారు.. కార్యక్రమం లో డాక్టర్:కాశినాథ్.నాయకులు రావుల శ్రీనివాస్, ధర్మ గౌడ్, కొట్టె హన్మాండ్లు, నర్సారెడ్డి, దేవేందర్, గంగారెడ్డి, నరేందర్,అనిల్, హైమద్, సాయినాథ్, తదితరులు ఉన్నారు.

# అమ్మానాన్న అనాథ శరణాలయంలో నంగునూరి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**అభాగ్యుల సమక్షంలో అట్టహాసంగా జన్మదిన వేడుకలు**



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఉపాధ్యకుడు నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్యవైశ్యులు శనివారం నల్గొండ జిల్లాలోని అమ్మనాన్న అనాథ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రముఖ వ్యాపారవేత్త సమాజ సేవకుడు నంగునూరి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా అమ్మానాన్న అనాథ శరణాలయంలో అభాగ్యుల సమక్షంలో అట్టహాసంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగిందని,ముందుగా హోమం నిర్వహించి,శివుడికి రుద్రాభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించి అనాథలకు దుస్తులు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు అనంతరం నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నా జన్మదినం సందర్భంగా అమ్మానాన్న అనాథ శరణాలయంలో అభాగ్యులకు నా వంతు సహాయంగా సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ కొంటు ముకుందం,కుమారుడు చిరంజీవి సుమన్ ,విహావా వేడుకల్లో బేరి రామచంద్ర రావు యాదవ్



**తెలంగాణ సేన :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ కొంటు ముకుందం,కుమారుడు చిరంజీవి సుమన్ , మరియు నిజామాబాద్ వాస్తవ్యులు శ్రీ లాయర్ సుదర్శన్ , కుమార్తె నవ్య గారి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీ భేరి రామచంద్ర యాదవ్ , కాబోయే నవ దంపతులను శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు అని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఆర్కే సాయన్న , బీసీ యువ నాయకులు కుమార్ యాదవ్ , తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక నాయకులు మరియు ముఖ్య సలహాదారు శ్రీ పట్లూరి కృష్ణమోహన్ , గౌరవ అధ్యక్షులు శ్రీ తమ్మా చంద్రమౌళి , చేతిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , కొంటు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, జోరిగే వారి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, మరియు బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కాబోయే నవ దంపతులను ఆశీర్వదించారు.

# శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణ సేన :** యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆశ్రమ నిర్వాహకులు, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి ఆలయం దర్శించుకుని రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ శ్రీ గురు రాఘవేంద్ర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం,అభినందనీయం అని త్రివిధ దళాలకు మన బలం కల్పించాలని, భారత దేశం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.

# నంగునూరి సత్యనారాయణకు ఘన సన్మానం



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ కు జగదేవపూర్ అయ్యప్ప దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఆర్యవైశ్య సీనియర్ నాయకుడు, నంగునూరి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా, జగదేవపూర్ అయ్యప్ప దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో బుద్ధ వెంకటయ్య, బుద్ధ మహేందర్, చంద్ర శేఖర్, హరి ప్రసన్న పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన పెద్ది






**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** 1) దుగ్గొండి మండలం లోని రేపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోర్తాల శ్రీనివాస్ - సునీత గార్ల కుమారుడు సునీల్ - శ్రీజ గార్ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.

2) రేబల్లె గ్రామానికి చెందిన మైదం రవి - సునీత గార్ల కుమారుడు నాగరాజు - జయశ్రీ గార్ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వర్ రావు , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మేర్గు రాంబాబు, మండల పార్టీ నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఇంచార్జి ఊరటి రవి, మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఒయ్యారి నడకే స్త్రీకి నగ



కవి భర్తృహరి ప్రతి మానవుడికి జీవన గమనంలో ఉపయోగపడే 'నీతి', 'శృంగార', 'వైరాగ్య' శతకాలను రచించాడు. ఈ మూడు శతకాలు అమూల్య రత్నాల వంటి శ్లోకాలతో నాటినుంచి నేటివరకూ లోకాన్ని ప్రభావితం చేస్తూనే ఉన్నాయి.భర్తృహరి యోగిగా మారకముందు రచించిన శతకమ్ 'నీతి శతకమ్' కాగా ఆ తదుపరి రచించినది 'శృంగార శతకమ్'. కవి భర్తృహరి తన భార్య పింగళతో సంసార జీవితాన్ని గడిపే కాలంలో, సమాజంలోని శృంగార జీవన విధానాన్ని పరికిస్తూ ఈ 'శృంగార శతకమ్'ను వ్రాసి ఉంటాడని పండితాభిప్రాయం.'శమ్భు స్వయమ్భు హరయో హరిణే- క్షణానాం/ యేనా క్రియన్త సతతం గృహకుంభదాసాః/ వాచామ గోచర చరిత్ర విచిత్రితాయ/ తస్మై నమో భగవతే మకరధ్వజాయ' -శివ, బ్రహ్మాది విష్ణు దేవుళ్లనూ సైతం వాళ్ల భార్యలకధీనులుగా చేసి ఇండ్లలో ఘటదాసులుగా మార్చి, ఇట్లా మాటలకందని చేతలనెన్నింటినో చేసేవాడైన మన్మథ దేవుడికి నమస్కారం అంటూ నమస్కరిస్తూ భర్తృహరి ఈ శతకాన్ని ప్రారంభించారు.ఇందులో 'స్త్రీ ప్రశంస' మొదలుకొని 'ఋతు వర్ణన పద్ధతి' వరకూ ఏడు శీర్షికలతో నూరు శ్లోకాలున్నాయి. భర్తృహరి మూడు శతకాలలోని శ్లోకభావాలననుసరించి ప్రఖ్యాత సంస్కృత కావ్య వ్యాఖ్యాత రామచంద్ర బుధేంద్రుడు శీర్షికలను నిర్ణయించాడని చెప్తారు.

**మొదటి శీర్షిక:** 'స్త్రీ ప్రశంస'లో 'స్మితేన భావేన చ లజ్జయా' సుందర దరహాసంతో, సిగ్గుతో, బెదురుతో, సొగసుగా ముఖం తిప్పుకునే విధానాలతో, క్రీగంటి చూపులతో స్త్రీలు తమ భర్తలను తమ చెంతనే బంధిస్తారంటూ, కనుబొమ్మల నేర్పుదనాల ముడిపాటులూ, ఓర చూపులూ, ముసిముసి నవ్వులూ, మెత్తని మాటల పలుకరింపులూ, సాగుతూ నిలుస్తూ మళ్లీ సాగే ఒయ్యారాల నడకలు స్త్రీలకు ఆభరణాలూ, ఆయుధాలూ అనీ పందొమ్మిది శ్లోకాల్లో స్త్రీని భర్తృహరి ప్రశంసించాడు.చక్కని కనుబొమ్మలు పద్మ సౌందర్యాన్ని అవహేళన చేయగలిగే ఆ కన్నులూ, మేలిమి పసిడిని ప్రక్కకు పెట్టగలిగే మేనిరంగూ యువతులకు పుట్టుసొమ్ములంటాడు. అందమైన మగువకు మన్మథుడు సేవకుడేనని, ఆమె కనుబొమ్మల కదలికల సూచనలతో మన్మథుడు తన బాణాలను వేసేవాడుగా నడుచుకుంటున్నాడనీ అంటాడు. చీకట్లను పోగొట్టే దీపమూ, జ్వాలాశిఖాగ్నీ, తారలూ, సూర్యచంద్రులూ ఉన్నా%ా% కొదమ లేడి కన్నుల వంటి కనులు కలిగిన ప్రియకాంత చెంతలేకుంటే ఈ లోకమే తన కంధకారమయమనీ చెప్తాడు.రెండవ శీర్షిక: 'సంభోగ (సౌఖ్య) వర్ణనము'లో సంభోగ శృంగారాన్నీ, విప్రలంభ శృంగారాన్నీ పదమూడు శ్లోకాల్లో వర్ణించాడు. 'విశ్రమ్య విశ్రమ్య వనే ద్రుమాణాం.. నివారయన్తీ శశినోమయూఖాన్' -కాంతుడి విరహంలో కాగుతున్న కోమలి ఒకామె రాత్రి తోటలో చంద్ర కిరణాల తాపాన్ని తట్టుకోవడానికి తలపై కొంగును కప్పుకొని అక్కడ తచ్చాడుతూ చెట్ల నీడల్లో కూర్చుంటూ సేద దీరిలేస్తూ తిరిగి కూర్చుంటూ మళ్లీ లేచి తిరుగుతూ ప్రియుడి కోసం ఎదురుచూస్తుందని విప్రలంభ శృంగారాన్ని వర్ణించాడు. కుముదాక్షులూ, ఇందీవరాక్షులూ అయిన మాప్రేయసుల యవ్వన రూపాలను ముసలితనం ఆవరించక మునుపే సుఖ భోగాలలో తేలడానికి మాకు ఇళ్ళకు వెళ్ళడానికి అనుమతి ఇవ్వండి ఓ రాజా! అంటూ రాజును అర్థిస్తాడు.మూడవ శీర్షిక: 'పక్షద్వయనిరూపణం'లో స్త్రీలను ప్రేమతో చూసుకునేవారికి ఇహలోక సౌఖ్యాలూ, స్త్రీలపై విరక్తితో వారిని త్యజించేవారికి పరలోక సౌఖ్యాలు కలుగుతాయనీ అనురక్తి, విరక్తి అనే రెండు పక్షాలుగా ఏడు శ్లోకాల్లో వర్ణించాడు. మానవా- నీవు విరాగివై అడవి జింకలకు పచ్చని దర్భలను ఆహారంగా అందిస్తూ అక్కడే అడవిలో ఉండిపో లేదా అనురాగివై నీ వధూమణికి తాంబూలాన్ని ప్రేమతో అందిస్తూ నీ గృహ స్వర్గంలోనే ఉండిపో! అని చెప్తాడు. ఇక్కడినుంచే భర్తృహరి వైరాగ్యం వైపు మళ్లుతున్నాడని చెప్పవచ్చు. ఓ జనులారా! ఘననితంబినులైన ప్రమదల కన్నా మనోజ్ఞమైన వారెవరూ లోకంలో లేరు, విరహాన్ని రగిలించి ఏడిపించడంలో వీళ్ల కన్నా ఇంకెవరూ లేరని అంటాడు.నాలుగవ శీర్షిక: 'కామినీ గర్హణము'లో 'కాన్తేత్యుత్పలలోచనేతి విపులో శోణీభరే..' అన్ని తెలిసిన విద్వాంసుడూ యవ్వనాదులు అశాశ్వతం అని తెలిసి కూడా అందమైనది మగువ అని మెచ్చుకుంటూ మన్మథకేళుల్లో తేలియాడుతుంటాడు. ఆహా! మోహపు దుశ్చేష్ట ఎంతటి ఆశ్చర్యకరమని అంటాడు. అతివను, తలచుకుంటే ఆమె మన్మథ తాపాన్ని రగిలిస్తుందనీ, చూస్తేనే మదన సంబంధోన్మాదాన్ని పెంచుతుందనీ, తాకితేనే మోహపు తన్మయత్వాన్ని కలిగిస్తుందనీ.. ఇట్లా అస్థిరంగా, బలహీనంగా మార్చే ఆ అతివ ప్రేయసి ఎట్లా అవుతుందని ప్రశ్నిస్తాడు. అనురాగం ఉన్నప్పుడు ఆమె అమృతలత, అనురాగం లేనప్పుడు ఆమెనే విషమంజరి అని ఇట్లా స్త్రీని గర్హిస్తూ ఇరువై శ్లోకాలు రచించాడు భర్తృహరి.ఐదవ శీర్షిక: 'సువిరక్త పద్ధతి'లో స్త్రీల పట్ల విముఖులైన వాళ్లలో సువిరక్తులూ, దుర్విరక్తులూ అని పురుషులలో రెండు రకాలని చెప్తాడు. తెల్లని విశాల నేత్రాలు కలవారైన, పరువాల గరువాల మిడిసిపాటుతో ఎద సంపద గలవారైన అతివల అందమైన రూపాలను చూసి ఏ పురుషుల మనసులు మదన వికారానికి లొంగిపోవో వారే ధన్యులు అంటూ సువిరక్త పద్ధతిని తొమ్మిది శ్లోకాల్లో వరిస్తాడు.ఆరవ శీర్షిక: 'దుర్విరక్త పద్ధతి'లో 'తావదేవ కృతినామపి స్ఫురత్యేష నిర్మల వివేకదీపః' విద్వాంసులనెంతవరకూ ఆడవాళ్ల వయ్యారాల వాలుచూపుల అంచులు తాకవో అంతవరకూ ఆ విద్వాంసుల నిర్మల వివేకదీపం ఉజ్వలంగా ప్రకాశిస్తుందంటూ స్త్రీలపై నిందాపూర్వకంగా పది శ్లోకాలు రాశాడు.ఇక ఏడవ శీర్షిక: 'ఋతు వర్ణన పద్ధతి'లో 'పరిమళభృతో వాతాః శాఖా నవాంకుర కోటయోః' పవనాలు పరిమళభరితాలయ్యాయి, చెట్లకొమ్మలు క్రొత్త చిగురులు వేశాయి, మగ కోకిలల కాకలీ స్వరగీతాలు ఆడ కోకిలలకు పియాన్ని కూరుస్తున్నాయి, వనితల వదనేందు బింబాలు మరుకేళుల వల్ల చెమట చుక్కలతో చెమరుస్తున్నాయి, వసంతం వస్తూండగానే ధరిత్రిపై ప్రతిదీ సుందర మధుర గుణ ప్రవర్ధమానమై ప్రవర్ధిల్లుతుదన్నదని వసంత ఋతువు గురించి ఆరు శ్లోకాల్లో వర్ణించాడు.'అచ్ఛాచ్ఛచన్దనరసార్ద్రతరా మృగాక్ష్యో' స్వచ్ఛ చందనరసాల మైపూతలతో స్త్రీలూ, జలయంత్ర సదనాలు, పుష్పాలు, పున్నమి వెన్నెలా, విరజాజి వాసనల మందమారుతమూ మున్నగునవి గ్రీష్మ ఋతువులో హర్షాన్నీ, మన్మథుడి గర్వాన్నీ పెంచుతున్నాయని గ్రీష్మఋతువును భర్తృహరి మూడు శ్లోకాల్లో వర్ణించాడు. ఇక వర్షఋతువు గురించి కామాన్ని ఉద్దీప్తం చేసేదని చెప్తూ ఆరు శ్లోకాల్లో వర్ణించాడు. ఇంకా శరదృతువులో పురుషుడు నడిరాత్రి వరకు అటూ ఇటూ పొరలి చిన్న కునుకు తీసి లేచి ప్రియకాంతతో కూడి తర్వాత ఆరని దాహంతో ఉన్నవాడై తన ప్రియకాంత కౌగిలి నుంచి కొంత విడి వడి మట్టి పాత్ర నుంచి అందించే నీటిధారను -శరత్కాల చంద్రుడి వెన్నెలలో ఎవడైతే తాగడో వాడు అదృష్ట హీనుడంటూ ఒక్క శ్లోకంలో అద్భుతంగా వర్ణించాడు.చివర శిశిర ఋతువును రెండు శ్లోకాలలో వర్ణిస్తూ శిశిర ఋతువే పవనుడై అతివేగంగా వీస్తూ స్త్రీల కేశాలను చిందరవందర చేస్తూ, వస్త్రాలను ఈడ్చేస్తూ, పెదవులు కొరుక్కునేలా చేస్తూ భర్తల వలెనే సంచరిస్తున్నాడని చెప్తాడు. ఇట్లా భర్తృహరి నాటి సమాజ శృంగార జీవనాన్ని చెప్తూ శృంగారంలోని అతిని వర్జిస్తూ 'శృంగార శతకాన్ని' రచించాడు.ఇక హేమంత ఋతువును రెండు శ్లోకాలలో వర్ణిస్తూ పెరుగు, నెయ్యిలను కలిపి సుష్టుగా భుజించినవాడు, భార్యల బిగి కౌగిళ్ళలో ఉన్నవారు, తాంబూలం నమలి ఇళ్ల లోలోపలి గదుల్లో స్త్రీ పురుషులు సుఖంగా నిద్రిస్తున్నారంటాడు భర్తృహరి.తెలంగాణ ప్రజలకు భాష ఓ పిలుపు మాత్రమే కాదు. చరిత్ర మారినా చెదరని అస్తిత్వం. అందుకే తెలంగాణ ఘన సాహిత్యానికి పెద్దపీట వేస్తూ చెలిమెను నిర్వహిస్తున్నది మన పత్రిక. అలసిసొలసిన వేళల్లో కళారూపాలైనా, పోరుబాటల్లో పాటలా మారినా, ఆత్మగౌరవాన్ని కథతో నినదించినా%ా% తనదైన శైలి తెలంగాణది. ఆ సాహిత్యంలో మీకు ఎలాంటి అభిరుచి ఉన్నా, కలాన్ని కదిలించండి. ఆసక్తిగా, సూటిగా తెలంగాణ సాహిత్యానికి సంబంధించిన రచనలు చేయండి

## హర్యానా ఓట్ షేర్‌లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య స్వల్ప తేడా



హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ విక్టరీ కొట్టిన విషయం తెలిసిందే. అయితే తాజా ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఓట్ షేర్ లో పెద్దగా తేడా లేదు. కమలం పార్టీ చాలా సింపుల్ మెజారిటీతో గట్టెక్కింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 39.94 శాతం ఓట్లు పోలవ్వగా, కాంగ్రెస్ పార్టీకి 39.09 శాతం ఓట్లు పడ్డాయి. వాస్తవానికి గత ఎన్నికలతో పోలిస్తే, రెండు పార్టీలకు అధిక సంఖ్యలోనే ఓట్లు పోలయ్యాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికలతో పోలిస్తే 11 శాతం ఓట్లు అధికంగా పడ్డాయి. ఈసారి బీజేపీకి కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే అధికంగా పోలయ్యాయి.హర్యానా అసెంబ్లీలో మొత్తం 90 సీట్లు ఉన్నాయి. అయితే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 40 సీట్లు దక్కాయి. అప్పుడు ఆ పార్టీ ఓట్ షేర్ 36.49 శాతం మాత్రమే. ఆ ఎన్నికల్లో 31 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీకి 28.08 శాతం ఓట్లు పడ్డాయి. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 48 స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ.. మూడవ సారి హర్యానాలో సర్కారును ఏర్పాటు చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీకి ఈ సారి ప్రభుత్వ ఏర్పాటు చేసే అవకాశం వస్తుందని ఎగ్జిట్ పోల్స్ చెప్పిన అంచనాలు తలకిందులయ్యాయి. ఆ పార్టీకి ఈసారి 37 సీట్లు దక్కాయి. ఐఎన్ఎల్‌డీ మూడు, ఇండిపెండెంట్లు మరో మూడు సీట్లు గెలుచుకున్నట్లు ఈసీ వెబ్‌సైట్ ద్వారా తెలుస్తోంది.సిర్సా సీటు నుంచి ఈసారి బీజేపీ పోటీ చేయలేదు. అలాగా బివానీ సీటు నుంచి కాంగ్రెస్ పోటీపడలేదు. ఈ సారి ఎన్నికల్లో ఐఎన్ఎల్‌డీ పార్టీ ఓట్ షేర్ పెరిగింది. 2019లో ఆ పార్టీకి 2.44 శాతం ఓట్లు పడగా, ఈసారి 4.14 శాతం ఓట్లు పోలయ్యాయి. జేజేపీకి మాత్రం ఘోరమైన జలక్ తగిలింది. 2019లో జేజేపీ పార్టీకి 15 శాతం ఓట్లు పోలయ్యాయి. అప్పుడు ఆ పార్టీ 10 సీట్లు గెలుచుకున్నది. కానీ ఈసారి ఆ పార్టీకి కేవలం 0.90 శాతం ఓట్లు మాత్రమే పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీకి ఈసారి 1.79 శాతం ఓట్లు పోలయ్యాయి. నోటా వోట్ షేర్ 0.52 శాతం నుంచి 0.38 శాతానికి తగ్గింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెరో 5 సీట్లు గెలుచుకున్నాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ 46.11 శాతం, కాంగ్రెస్‌కు 43.67 శాతం ఓట్లు పడ్డాయి.

# ఒళ్లు గుల్ల చేసే కీళ్ల నొప్పులు



ఈ మధ్య కాలంలో కీళ్ల నొప్పులు అనే పదం చాలా మంది నోట సాధారణంగా వింటున్నాం. అదే ఓ పది పదిహేనేండ్ల కిందటైతే కేవలం 60 ఏండ్లు దాటినవారిలో మాత్రమే ఈ సమస్య కనిపించేది. కానీ అభివృద్ధికి, పెరుగుతున్న పరిజ్ఞానానికి సమాంతరంగా మనుషుల్లో అనారోగ్య సమస్యలు కూడా అధికమవుతున్నాయి. ఈ క్రమంలో ఒకప్పుడు వయసు పైబడినవారిలో కనిపించే కీళ్ల నొప్పుల సమస్య (ఆర్థరైటిస్) ఇప్పుడు 20- 40 ఏండ్లవారిలోనూ చూస్తున్నాం. అయితే, నిజానికి ఆర్థరైటిస్‌కు వయసుతో సంబంధం లేదు. ఏ వయసువారికైనా వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీన్ని దీర్ఘకాలిక వ్యాధిగా చెప్పవచ్చు. అలానే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అంటూ లేదు. కానీ, సకాలంలో చికిత్స తీసుకుంటే వ్యాధిని నియంత్రణలో ఉంచవచ్చు.ఒకప్పుడు ఆర్థరైటిస్‌కు చికిత్స అంతగా అందుబాటులో లేదు. అయితే, దశాబ్ద కాలం నుంచి ఆర్థరైటిస్ సమస్యలకు ప్రత్యేక చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఇక మనలో చాలామందికి కీళ్లనొప్పులను చాలా తేలిగ్గా తీసుకుంటారు. సమస్యపై అవగాహన లేక తీవ్ర అనారోగ్యాలకు గురవుతారు. అందుకని కీళ్లనొప్పుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది అక్టోబర్ 12న ప్రపంచవ్యాప్తంగా 'వరల్డ్ ఆర్థరైటిస్ డే'ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ నేపథ్యంలో కీళ్లనొప్పులు ఎందుకు వస్తాయి, వాటి వల్ల కలిగే అనర్థాలేంటి, వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, అందుబాటులో ఉన్న చికిత్స విధానాలు తదితర అంశాలను గురించి తెలుసుకుందాం.

### ఆర్థరైటిస్ అంటే

కీళ్లకు సంబంధించిన వ్యాధులను ఆర్థరైటిస్ డిసీజెస్ అంటారు. వీటిలో చాలా రకాలు ఉంటాయి. కానీ ప్రధానంగా మూడు రకాలు%ా% సెప్టిక్ ఆర్థరైటిస్, ఆస్టియో ఆర్థరైటిస్, ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్ ఎక్కువమందిలో కనిపిస్తుంటాయి. ఇక ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్ అనేది ఈ మధ్యకాలంలో సర్వసాధారణంగా కనిపించే సమస్యగా చెప్పవచ్చు.

### సెప్టిక్ ఆర్థరైటిస్

ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చే ఆర్థరైటిస్‌ను సెప్టిక్ ఆర్థరైటిస్ అంటారు. కీళ్లలో ఇన్ఫెక్షన్స్ వచ్చినప్పుడు లేదా శరీరంలో వచ్చిన ఇన్ఫెక్షన్స్ కీళ్లకు వ్యాప్తి చెందినప్పుడు సెప్టిక్ ఆర్థరైటిస్ వచ్చే అవకాశాలుంటాయి. దీనివల్ల తీవ్రమైన కీళ్లనొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

### ఆస్టియో ఆర్థరైటిస్

వయసు రీత్యా వచ్చే కీళ్లనొప్పులను ఆస్టియో ఆర్థరైటిస్ అంటారు. ఈ సమస్య కీళ్ల అరుగుదల వల్ల తలెత్తుతుంది. సాధారణంగా వయసు పెరిగే కొద్దీ ఎముకలు, కీళ్లు అరుగుదలకు గురవుతాయి. ఈ విధంగా కీళ్లలో అరుగుదల ఏర్పడినప్పుడు మోకాళ్ల నొప్పులు, తుంటినొప్పి, నడుం నొప్పి వంటివి బాధిస్తాయి.

### ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్

కీళ్లలో వాపు వల్ల వచ్చే నొప్పులను ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్ అంటారు. ఇది స్త్రీ, పురుషులు ఇద్దరిలో వచ్చినప్పటికీ పురుషుల కంటే స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తుంది. అంతేకాకుండా ప్రస్తుతం వెలుగు చూస్తున్న ఆర్థరైటిస్ సమస్యల్లో ఇది సర్వ సాధారణం. ప్రతి 100 మందిలో కనీసం ఒకరు ఈ వ్యాధికి గురవుతున్నారు.

### ఎందుకు వస్తాయి?

ఆటో ఇమ్యూన్ కండిషన్ వల్ల కీళ్ల వ్యాధులు వస్తాయి. అంటే శరీరంలో వ్యాధి నిరోధక శక్తికి సంబంధించిన కణాలు వ్యాధి కారకాలపై దాడిచేయడంతోపాటు మన శరీరంపై కూడా దాడి చేస్తాయి. ఎప్పుడైతే శరీరంలో ఆటో ఇమ్యూన్ కండిషన్ ఏర్పడుతుందో అప్పుడు వివిధ రకాల కీళ్ల వ్యాధులు తలెత్తుతాయి. ఇవి బయటి కారణాల వల్ల వచ్చిన వ్యాధులు కాదు. మన శరీరంలోనే పుట్టిన రుగ్మతలు. ఇందులో చాలా రకాలు ఉంటాయి. ప్రధానంగా రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది సర్వసాధారణంగా వస్తుంది. ఆటో ఇమ్యూన్ కండిషన్‌లో ఇది కనిపిస్తుంది. ఇది కాకుండా లూపస్, స్క్లీరోడెర్మా, మయోసైటిస్, యాంకిలోజింగ్ స్పాండిలైటిస్ కూడా ఆటో ఇమ్యూన్ వ్యాధులే. వీటి కారణంగా కూడా కీళ్లనొప్పులు రావచ్చు. కీళ్లనొప్పులు ఉన్నవారిలో ఈ కండిషన్స్ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

### నిర్లక్ష్యం వద్దు

కీళ్లనొప్పులను నిర్లక్ష్యం చేయకూడదు. వాటిని పట్టించుకోకపోతే సమస్య ప్రధాన అవయవాలపైనా ప్రభావం చూపవచ్చు. ముఖ్యంగా ఆర్థరైటిస్‌ను నిర్లక్ష్యం చేస్తే కొందరిలో చర్మవ్యాధులు, రక్తకణాలు తగ్గిపోవడం జరుగుతుంది. మరికొందరిలో కిడ్నీలు దెబ్బతినే అవకాశాలు ఉంటాయి. నరాల సమస్యలు కూడా తలెత్తవచ్చు. గుండె సమస్యలు, ఊపిరితిత్తుల సమస్యలు ఏర్పడే అవకాశం లేకపోలేదు. పురుషుల్లో అయితే యాంకిలోజింగ్ స్పాండిలైటిస్ సమస్య ఉత్పన్నమవుతుంది. హెచ్ఎల్ఏ బి-27 జీన్ వల్ల పురుషుల్లో దీని రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అందుకని కీళ్లనొప్పులు బాధిస్తున్నప్పుడు ప్రత్యేక చికిత్స విధానాలు తెలిసిన రుమటాలజిస్టును సంప్రదించడం ఉత్తమం.

### గర్భిణులు జాగ్రత్త!

గర్భధారణ సమయంలో ఆర్థరైటిస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకని గర్భిణులు అప్రమత్తంగా ఉండాలి. ఆర్థరైటిస్ ఉన్న స్త్రీలు గర్భం దాల్చితే సమస్య పెరిగే అవకాశాలు ఉంటాయి. లేదా ప్రసవం తర్వాత కూడా ఆర్థరైటిస్ రావచ్చు. ఒకవేళ గర్భధారణకు ముందే వ్యాధి ఉంటే, వైద్యుల పర్యవేక్షణలో వ్యాధిని నియంత్రణలో ఉంచిన తర్వాత గర్భధారణకు వెళ్లడం ఉత్తమం. అంతేకాకుండా సురక్షిత ప్రసవం కోసం మందులు మార్చించుకోవాలి.

### నిర్ధారణ పరీక్షలు

కుటుంబ నేపథ్యం ఉంటే ఆర్థరైటిస్‌కు 5 శాతం ముప్పు ఎక్కువగా ఉంటుంది. అంటే కుటుంబసభ్యుల్లో ఎవరికైనా ఆర్థరైటిస్ సమస్య ఉండి ఉంటే వారికి ఈ సమస్యలు వచ్చే అవకాశాలు సాధారణ రోగుల కంటే ఎక్కువగా ఉంటాయి. కొన్ని రకాల మందుల వల్ల కూడా గౌట్ ఆర్థరైటిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ఆర్థరైటిస్‌ను నిర్ధారించడానికి ముందుగా రోగి లక్షణాలు, ఆరోగ్య చరిత్రను పరిశీలించిన తర్వాత రుమటాయిడ్ ఫ్యాక్టర్, యాంటి సీసీపీ, యాంటి న్యూక్లియర్ యాంటిబాడీ (ఏఎన్ఏ) తదితర పరీక్షలు జరిపి వ్యాధిని నిర్ధారిస్తారు.


### వైద్యుల పర్యవేక్షణలో

ఆర్థరైటిస్ వ్యాధులకు పూర్తిస్థాయి చికిత్స లేదు. ప్రారంభ దశలో గుర్తిస్తే వ్యాధిని నియంత్రణలో ఉంచవచ్చు. జీవనశైలి, ఆహార నియమాలు, రోజువారీ వ్యాయామం, ధూమపానం, మద్యపానం లాంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండటం, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ తదితర నియమాలు పాటించాలి. ప్రస్తుతం బయలాజిక్స్ అనే ఇంజెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. సకాలంలో సరైన పద్ధతిలో మందులు వాడాలి. వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే మందులు తీసుకోవాలి. రుమటాయిడ్ వ్యాధుల్లో ఎక్కువగా స్టిరాయిడ్స్, ఇమ్యునో సప్రెసెంట్స్ వాడుతారు. ఎక్కువగా మెథోట్రెక్సేట్, ఎజాథయోప్రిన్, సల్ఫాసాలజిన్, మైకోఫినోలేట్ తదితర ఇమ్యునో సప్రెసెంట్స్ వినియోగించడం జరుగుతుంది. అయితే ఈ మందులను అనుభవజ్ఞులైన రుమటాలజీ వైద్యులు పర్యవేక్షణలో సరైన పద్ధతిలో వినియోగిస్తే ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు.

# రోజూ పెరుగు ఆరోగ్యం మెరుగు

మన రోజువారీ ఆహారంలో అనాదిగా వాడుకలో ఉన్న పాల ఉత్పత్తి పెరుగు. ఇంట్లో తోడుపెట్టుకుని తయారు చేసుకున్న పెరుగుతో శరీరానికి ఒనగూరే ప్రయోజనాలు ఎన్నో. అంతేకాదు, చర్మం, వెంట్రుకల ఆరోగ్యానికి పెరుగు గొప్ప ఉపకారి. పెరుగు రోగ నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. ఎముకలు, దంతాలను పటిష్ఠం చేస్తుంది. శరీర బరువు సమతూకంలో ఉండటానికి రోజువారీ ఆహారంలో పెరుగును భాగం చేసుకుంటే మంచిది.పాల నుంచి వచ్చే ఉప ఉత్పత్తి పెరుగు. కాబట్టి, ఇందులో కాల్షియం, విటమిన్ బి-2, విటమిన్ బి-12, పొటాషియం, మెగ్నీషియం లాంటి ఎన్నో అత్యవసరమైన పోషకాలు ఉంటాయి. పైగా పాలకంటే కూడా సులువుగా అరిగిపోతుంది.సజీవ బ్యాక్టీరియా సమృద్ధంగా ఉండే పెరుగు గొప్ప ప్రొబయోటిక్ ఆహారం. ఇది మంచి బ్యాక్టీరియా కావడంతో పేగుల పనితీరు మెరుగుపడటానికి, మంటగా ఉన్న జీర్ణవ్యవస్థ చల్లబడటానికి, గడబిడగా ఉన్న కడుపును శాంతపరచడానికి ఎంతో ఉపకరిస్తుంది. పెరుగులో ఉండే సజీవ బ్యాక్టీరియా వ్యాధికారక క్రిములతో పోరాడుతుంది. అలా పొట్ట ఆరోగ్యానికి హామీగా ఉంటుంది.పెరుగు చర్మంపై మాయిశ్చరైజింగ్ ప్రభావాన్ని చూపిస్తుంది. పొడిబారిన చర్మానికి సహజసిద్ధంగా తేమనిస్తుంది. పొటాషియం, మెగ్నీషియం లాంటి పోషకాలు సహా పెరుగులో ఉండే ప్రత్యేకమైన ప్రొటీన్లు అధిక రక్తపోటును తగ్గించడంలో సాయపడతాయి. గుండె ఆరోగ్యానికి భరోసాను ఇస్తాయి.శరీర బరువును తగ్గించుకునేందుకు పెరుగు రెండు విధాలుగా ఉపకరిస్తుంది. ఒకటి, రక్తంలో పేరుకుపోయిన కార్టిసోల్ స్థాయిని తగ్గిస్తుంది.మన శరీరంలో పొట్ట, గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోయేలా చేసే హార్మోన్ కార్టిసోల్. రెండోది, మనకు జంక్ ఫుడ్ అంటే ఉవ్విళ్లూరడాన్ని తగ్గిస్తుంది.అలా మన డైట్‌పై దృష్టి సారించేలా చేస్తుంది.పెరుగులో కాల్షియం, ఫాస్పరస్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన దంతాలు, ఎముకలు దృఢంగా ఉండటానికి దోహదపడతాయి.పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది ఫంగస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తుంది. కాబట్టి, పెరుగును హెన్నాతో కలిపి మాడుకు పట్టిస్తే చుండ్రును అరికట్టవచ్చు. అంతేకాదు పెరుగు హెయిర్ కండిషనర్‌గా కూడా పనిచేస్తుంది.విటమిన్లు, ఖనిజ లవణాలు పెరుగులో పుష్కలం. అలా ఇది మనకు తేలిగ్గా దొరికే మంచి శక్తి వనరు. పైగా యాంటి ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది.రోజువారీ పనిభారం నుంచి త్వరగా తేరుకునేందుకు ఉపకరిస్తుంది.తాజా పండ్లు, లేదంటే అవిసె గింజలు, పొద్దుతిరుగుడు గింజలను కలిపిన ఒక కప్పు పెరుగు మనకు మరింత ఫైబర్, ఇతర పోషకాలను అందిస్తుంది.పండ్లు, తరిగిన ఉల్లిపాయలు, టమాటాలు, స్మూతీలలో కలపడం, కూరలకు మంచి రంగు వచ్చేలా చేయడానికి, రోజువారీ ఉపాహారాన్ని సంపూర్ణం చేసుకోవడానికి పెరుగు మంచి ఆహార పదార్థం.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య



**ములుగు జిల్లా ప్రతినిధి తెలంగాణ సేన :** తాడ్వాయి మండలం కల్వపల్లి గ్రామానికి చెందిన పుర్రి కన్నయ్య ఇటీవలే అనారోగ్య కారణంగా మరణించగా ఈ రోజు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసి ధైర్యం చెప్పిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు మండల పార్టీ నాయకులు యూత్ నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజోజు సాయికుమార్ సౌమ్యశ్రీ ల వివాహం



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** పల్లె వెలుగు సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఎన్ చారి ద్వితీయ పుత్రుడు మాజోజు సాయికుమార్ సౌమ్యశ్రీ ల వివాహం కొత్తపేట్ లోని రాజధాని కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రామకృష్ణ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం (టీజేయు) అధ్యక్షులు బొల్లమల్ల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ఎర్రోజు సత్యం, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎల్లారెడ్డి, బైరోజు కిషోర్, పర్వేజ్ అహ్మద్, తేజోమూర్తి, నవీన్, సంజీవరెడ్డి, విష్ణు, బైరోజు మహేష్, తోట సూర్య, సోహెల్ అహ్మద్, పొలంపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ధన బోయిన మల్లేష్ యాదవ్ ఉద్యోగ విరమణ మరియు క్రిసిర పుట్టినరోజు కార్యక్రమంలో భేరి రామచందర్ యాదవ్



**తెలంగాణ సేన :** హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ తెలంగాణ సేన న్యూస్: గచ్చిబౌలి గౌలిదొడ్డి విప్రో సర్కిల్ రోడ్ హ్యుందాయ్ కార్ షోరూమ్ వెనకాల ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో శ్రీ ధన బోయిన మల్లేష్ యాదవ్ ఉద్యోగ విరమణ కార్యక్రమం మరియు వారి ముద్దుల మనవరాలు క్రిసిర పుట్టినరోజు ఫంక్షన్ నిర్వహించడం జరిగింది. మే 2025 ఆరవ తేదీన శ్రీమతి శ్రీ ధన బోయిన రమ్య వికేష్ యాదవుల ముద్దుల కూతురు క్రిసిర పుట్టినరోజు శ్రీమతి శ్రీ ధన బోయిన శారద మల్లేష్ యాదవుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ గారు పాల్గొని క్రిసిర కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మరియు అదే క్రమంలో ధనభోయిన మల్లేష్ యాదవ్ కు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి క్రిసీరా ను ఉన్నత శిఖరాలను ఎదగాలని హాయిగా ఆడుతూ పాడుతూ పెరగాలని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఆశీర్వదించారు. ఉద్యోగ విరమణ పొందిన రాష్ట్ర బీసీ నాయకులు సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ ఎంప్లాయ్ అసోసియేషన్ కీలక పాత్ర పోషించారు ఎంప్లాయ్ ఇలా న్యాయమైన డిమాండ్ల కోసం ఎన్నో పోరాటాలు చేశారు శ్రీ ధన బోయిన మల్లేష్ యాదవ్ గారి సేవలను కొనియాడారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఉద్యోగ సంఘాల మాజీ అధ్యక్షులు దానబోయిన పరశురాం యాదవ్, ఉద్యోగ సంఘాల సీనియర్ నాయకులు మురళి యాదవ్, పాములేటి యాదవ్, మేకల కృష్ణ యాదవ్, సోమయ్య యాదవ్, బండా యాదయ్య యాదవ్, నాగపురి కృష్ణ యాదవ్, నాగపురి అశోక్ యాదవ్, మరియు దానబోయిన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు సెంట్రల్ యూనివర్సిటీ ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

ఆదివారం 11 - 05 - 2025

### పొగరాయుళ్లు జాగ్రత్త స్మోకింగ్‌తో
## ఈ సమస్య కూడా తప్పదు



స్టైల్‌గా మొదలు పెడతారు చివరికి దానికి బానిసగా మారుతుంటారు. పొగరాయుళ్లు స్మోకింగ్‌కు అలవాటు పడేది ఇలాగే. అయితే స్మోకింగ్ ఆరోగ్యానికి ఎంత ప్రమోదకరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. స్మోకింగ్ చేసినప్పుడల్లా మనిషి తన ఆయుష్షును తగ్గించుకున్నట్లేనని నిపుణులు హెచ్చరిస్తుంటారు. అయితే పొగరాయుళ్లు మాత్రం ఈ అలవాటును మానుకోరు. స్మోకింగ్ చేయడం వల్ల ఊపిరితిత్తులు దెబ్బనడం, గుండెపోటుకు దారి తీస్తుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే సిగరెట్ తాగడం వల్ల కేవలం శ్వాస సంబంధిత సమస్యలు రావడం మాత్రమే కాకుండా.. ఎముకల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. అంతేకాకుండా వెన్నుపూస ఆరోగ్యంపై కూడా స్మోకింగ్ కారణమవుతుందని తాజా పరిశోధనల్లో వెల్లడైంది. పొగతాగడం వల్ల స్పైనల్ స్టెనోసిస్‌తో పాటు డిజెనరేటివ్ డిస్క్ వంటి వ్యాధులు వస్తాయని పరిశోధనలో తేలింది. అప్పటికే వెన్ను నొప్పితో బాధపడుతోన్న వారు స్మోకింగ్ చేస్తే మరింత పెరుగుతుందని అంటున్నారు. ఇది స్పాండిలోసిస్ ప్రమాదాన్ని పెంచుతుందని నిపుణులు అంటున్నారు. ఇంతకీ ధూమపానం ఎముకల ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం పడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. స్మోకింగ్ వల్ల శరీరంలో నికోటిన్ పెరుగుతుంది. ఇది వెన్నుపాములోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీంతో పోషకాలు, ఆక్సిజన్ శరీరంలో అన్ని ప్రాంతాలకు చేరుకోదు. ఇది శరీరంలో వాపు, నొప్పి వంటి సమస్యలకు దారి తీస్తుంది. ఇక నికోటిన్ కారణంగా తక్కువ ఆహారం తీసుకుంటారు. ఇది బరువు తగ్గడానికి దారి తీస్తుంది. ఈ కారణంగా శరీరానికి అవసరమైన పోషకాహారం లభించదు. శరీరంలో నికోటిన్ కొత్త రక్త నాళాలను ఏర్పరుచుకునే శరీర సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. సిగరెట్‌లలో నికోటిన్‌తో పాటు కాడ్మియం, లెడ్, నికెల్, క్రోమియం మరియు కార్బన్ మోనాక్సైడ్ వంటి ప్రమాదకరమైన మరియు విషపూరితమైన అంశాలు ఉంటాయి, ఇవి శరీరానికి హాని కలిగిస్తాయి. స్మోకింగ్ వల్ల వెన్ను నొప్పి పెరిగే అవకాశాలు 30 శాతం పెరుగుతుందని అన్నల్స్ ఆఫ్ ది రుమాటిక్ డిసీజెస్‌లో ప్రచురించిన అధ్యయనంలో పేర్కొన్నారు. ఇందుకోసం 13,000 మంది పరిగణలోకి తీసుకున్నారు. ధూమపానం వల్ల వారి మెడ, భుజాలు, మోచేతులు, చేతులు, తుంటి, మోకాళ్లలో నొప్పి ఎక్కువగా ఉంటుందని కనుగొన్నారు.

## అవసరమా రీల్స్ పిచ్చితో రిస్క్ చేశాడు అమాంతంగా జారిపడి ప్రాణాలు కోల్పోయాడు




ఇంటర్‌నెట్ వినియోగం ప్రతి మూలన విస్తరించింది. దీంతో ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. అంతేకాదు..సోషల్ మీడియాలో ఫేమస్ అవ్వాలనే కోరిక కూడా ప్రతి ఒక్కరిలోనూ విపరీతంగా పెరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే..ప్రస్తుత సమాజంలో రీల్స్ ట్రెండ్ నడుస్తోంది. చిన్న పెద్ద అనే తేడా లేదు..రాత్రికి రాత్రే స్టార్స్ అయిపోవాలని ఆరాటపడుతున్నారు. ఇందుకోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఎక్కడున్నాం.. ఏం చేస్తున్నాం..? అవేవీ కూడా పట్టించుకోకుండా ప్రాణాలకు తెగించి ప్రమాదకర స్టంట్స్ చేస్తున్నారు. ఇక్కడ కూడా అదే జరిగింది. సోషల్ మీడియాలో వ్యూస్, లైక్స్ కోసం అత్యంత ఎత్తైన వంతెనను ఎక్కేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. పూర్తి వివరాల్లోకి వెళితే. బ్రిటన్‌కు చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్ సాహసోపేత స్టంట్ చేసి ప్రాణం పోగొట్టుకున్నాడు. స్పెయిన్‌లోని అత్యంత ఎత్తైన వంతెనను ఎక్కేందుకు ప్రయత్నించి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకోగా.. ఇప్పుడు ఆలస్యంగా బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రిటన్‌కు చెందిన సదరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ (26) స్పెయిన్‌లోని అత్యంత పొడవైన తలావెరా డి లా రీనాలోని కాస్టిల్లా-లా కేబుల్ బ్రిడ్జ్ ఎక్కేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పట్టుకోల్పోయి కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. కాగా, ఈ వంతెన ఎక్కడంపై నిషేధం ఉందని స్థానిక అధికారులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వంతెనపైకి పర్యాటకుల్ని అనుమతించడం లేదని స్పష్టం చేశారు.

## పసుపు కలిపిన పాలు వీరికి విషంతో సమానం పొరబాటున కూడా తాగకూడదు




సాధారణ పాల కంటే పసుపు పాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అందుకే జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులకు పసుపు పాలు మంచిదని వైద్యులు చెబుతుంటారు. దీంతో చాలా మంది ప్రతిరోజూ పసుపు పాలు తాగడం తమ దిన చర్యలో భాగంగా అలవాటు చేసుకుంటున్నారు. ఇలా రోజుకొక్క గ్లాసుడు పాలు తాగితే మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. పసుపులోని 'కుర్కుమిన్' కంటెంట్ మన శరీరంలోని రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. కాబట్టి సీజన్ మారుతున్నప్పుడు, అంటే వేసవి నుంచి వర్షాకాలం, వర్షాకాలం నుంచి శీతాకాలం మారేటప్పుడు పసుపును పాలలో కలిపి తాగడం వల్ల జలుబు, దగ్గు, కఫం, జ్వరం నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే పసుపు కలిపిన పాలు ఆరోగ్యానికి మేలే కాదు కీడు కూడా తలపెడతాయి. ముఖ్యంగా కొన్ని రకాల ఆరోగ్య సమస్యలున్న వారు పసుపు పాలు తాగకూడదు. ఎవరు తినకూడదు? ఎందుకు? వంటి పూర్తి సమాచారం మీ కోసం.. పసుపు పాలు ఆరోగ్యానికి వరం అయినప్పటికీ, వీటిని ఎక్కువగా తాగడం వల్ల కొందరి ఆరోగ్యంపై సానుకూల ప్రభావం కంటే ప్రతికూల ప్రభావం అధికంగా ఉంటుంది. గ్యాస్ లేదా కడుపు ఉబ్బరం వంటి కడుపు సంబంధిత సమస్యలు ఉన్నవారికి పసుపు పాలు మంచిది కాదు. ఎందుకంటే ఇందులోని పదార్థాలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. మధుమేహం వంటి సైలెంట్ కిల్లర్ వ్యాధులతో బాధపడేవారు వైద్యులను సంప్రదించకుండా పసుపు పాలను నేరుగా తాగకూడదు. తరచుగా తక్కువ రక్తపోటు సమస్యలతో బాధపడేవారికి పసుపు పాలు చాలా హానికరం. ఎందుకంటే ఇది రక్తపోటును మరింత తగ్గిస్తుంది. కొందరికి పాలతో అలర్జీ ఉంటుంది. ఇటువంటి వారు పసుపు పాలను తాగకుండా ఉండటం మంచిది. వర్షాకాలంలో లేదా చలికాలంలో పసుపు పాలు ఎక్కువగా తీసుకోకూడదు. ఆయుర్వేదం ప్రకారం.. పసుపు పాలను పరిమితి మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అప్పుడు ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందని నిరూపించబడింది. ఏదైనా సరే పరిమితికి మించి తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది.


# శరీరంలో ఈ లక్షణం కనిపిస్తే మీకు ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నట్లే బీ కేర్ ఫుల్











జీవనశైలి కారణంగా నేటి కాలంలో చిన్న వయసులోనే పెద్ద పెద్ద సమస్యలు వెంటాడుతున్నాయి. ముఖ్యంగా వేళాపాళాలేని తిండి, నిద్ర అనేక సమస్యలకు కారణం అవుతుంది. ఇటువంటి వాటిల్లో ఫ్యాటీ లివర్ సమస్య ఒకటి. రోజువారీ ఆహారంలో ఎక్కువ ఆయిల్, స్పైసీ ఫుడ్ తినడం, ప్రాసెస్ చేసిన ఆహారం తినడం, వ్యాయామానికి దూరంగా ఉండటం, క్రమం తప్పకుండా మద్యం సేవించడం వంటివి చేస్తే ఫ్యాటీ లివర్ సమస్య అనతి కాలంలోనే మీ శరీరంలో తిష్టవేస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్య వచ్చాక శరీరంలో అనేక ఇతర సమస్యలను కలిగిస్తుంది. రోజువారీ ఆహారంలో ఎక్కువ ఆయిల్, స్పైసీ ఫుడ్ తినడం, ప్రాసెస్ చేసిన ఆహారం తినడం, వ్యాయామానికి దూరంగా ఉండటం, క్రమం తప్పకుండా మద్యం సేవించడం వంటివి చేస్తే ఫ్యాటీ లివర్ సమస్య అనతి కాలంలోనే మీ శరీరంలో తిష్టవేస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్య వచ్చాక శరీరంలో అనేక ఇతర సమస్యలను కలిగిస్తుంది.

**1 / 5**

ఈ వ్యాధి బారిన పడినట్లయితే, నూనె, నెయ్యి వంటి హానికరమైన ఆహారాన్ని తీసుకోవడం పూర్తిగా మానేయాలి. క్రమం తప్పకుండా భోజనం చేయడం కూడా చాలా ముఖ్యం. ఆరోగ్యంగా ఉండాలంటే జీవనశైలిని పూర్తిగా మార్చుకోవాలి. నిజానికి ఫ్యాటీ లివర్‌కు ప్రత్యేకమైన ఔషధం అంటూ ఏమీ లేదు. జీవనశైలిని మార్చుకోవడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు. ఈ వ్యాధి లక్షణాలు తెలిస్తే ముందుగానే జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చు.

ఈ వ్యాధి బారిన పడినట్లయితే, నూనె, నెయ్యి వంటి హానికరమైన ఆహారాన్ని తీసుకోవడం పూర్తిగా మానేయాలి. క్రమం తప్పకుండా భోజనం చేయడం కూడా చాలా ముఖ్యం. ఆరోగ్యంగా ఉండాలంటే జీవనశైలిని పూర్తిగా మార్చుకోవాలి. నిజానికి ఫ్యాటీ లివర్‌కు ప్రత్యేకమైన ఔషధం అంటూ ఏమీ లేదు. జీవనశైలిని మార్చుకోవడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు. ఈ వ్యాధి లక్షణాలు తెలిస్తే ముందుగానే జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చు.

**2 / 5**

ఫ్యాటీ లివర్ వల్ల శరీరం కాలుష్య కారకాలను పూర్తిగా తొలగించలేదు. కాబట్టి మూత్రం రంగు, వాసనపై నిఘా ఉంచాలి. తగినంత నీరు తీసుకున్నప్పటికీ మూత్రం పసుపు రంగులో ఉండి దుర్వాసనతో ఉంటే వెంటనే ఫ్యాటీ లివర్ టెస్ట్ చేయించుకోవాలి. మీరు మీ చేతులను చూసినప్పటికీ ఫ్యాటీ లివర్ యొక్క లక్షణాలు గుర్తించబడతాయి. అరచేతులు ఉబ్బిపోవచ్చు. ఇది ఎటువంటి కారణం లేకుండా జరిగితే జాగ్రత్తగా ఉండండి. కొవ్వు కాలేయం ద్వారా ప్రభావితమైనప్పుడు, శరీరంలో నీరు చేరడం ప్రారంభమవుతుంది, ఫలితంగా చేతులు వాపు వస్తుంది. ఫ్యాటీ లివర్ వల్ల శరీరం కాలుష్య కారకాలను పూర్తిగా తొలగించలేదు. కాబట్టి మూత్రం రంగు, వాసనపై నిఘా ఉంచాలి. తగినంత నీరు తీసుకున్నప్పటికీ మూత్రం పసుపు రంగులో ఉండి దుర్వాసనతో ఉంటే వెంటనే ఫ్యాటీ లివర్ టెస్ట్ చేయించుకోవాలి. మీరు మీ చేతులను చూసినప్పటికీ ఫ్యాటీ లివర్ యొక్క లక్షణాలు గుర్తించబడతాయి. అరచేతులు ఉబ్బిపోవచ్చు. ఇది ఎటువంటి కారణం లేకుండా జరిగితే జాగ్రత్తగా ఉండండి. కొవ్వు కాలేయం ద్వారా ప్రభావితమైనప్పుడు, శరీరంలో నీరు చేరడం ప్రారంభమవుతుంది, ఫలితంగా చేతులు వాపు వస్తుంది.

**3 / 5**

మూత్రం మాత్రమే కాదు పాదాలు కూడా కొవ్వు కాలేయాన్ని సూచిస్తుంది. మీ పాదాలు ఎల్లప్పుడూ ఉబ్బినట్లు ఉంటే జాగ్రత్తగా ఉండాలి. పాదాలు, చీలమండల వాపు కాలేయ వ్యాధికి దారి తీస్తుంది. వీలైనంత త్వరగా వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి.

మూత్రం మాత్రమే కాదు పాదాలు కూడా కొవ్వు కాలేయాన్ని సూచిస్తుంది. మీ పాదాలు ఎల్లప్పుడూ ఉబ్బినట్లు ఉంటే జాగ్రత్తగా ఉండాలి. పాదాలు, చీలమండల వాపు కాలేయ వ్యాధికి దారి తీస్తుంది. వీలైనంత త్వరగా వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి.

**4 / 5**

అలసట కూడా కాలేయంలో అధిక కొవ్వుకు సంకేతం. మీరు తక్కువ శ్రమ చేసినా వెంటనే అలసిపోతే, అది శారీరక బలహీనత అని కొట్టిపారేయకూడదు. ఇలాగే వదిలేస్తే సమస్య క్రమంగా తీవ్రంగా మారుతుంది. కనుక సమయం ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. కొవ్వు కాలేయం పురుషులలో గైనెకోమాస్టియాకు కారణమవుతుంది. ఈ వ్యాధి రొమ్ము కణజాల పెరుగుదలకు కారణమవుతుంది. కాలేయం పనితీరు తగ్గినప్పుడు శరీరంలో హార్మోన్ల సమతుల్యత ఏర్పడుతుంది. ఫలితంగా రొమ్ము పరిమాణం పెరుగుతుంది. అలసట కూడా కాలేయంలో అధిక కొవ్వుకు సంకేతం. మీరు తక్కువ శ్రమ చేసినా వెంటనే అలసిపోతే, అది శారీరక బలహీనత అని కొట్టిపారేయకూడదు. ఇలాగే వదిలేస్తే సమస్య క్రమంగా తీవ్రంగా మారుతుంది. కనుక సమయం ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. కొవ్వు కాలేయం పురుషులలో గైనెకోమాస్టియాకు కారణమవుతుంది. ఈ వ్యాధి రొమ్ము కణజాల పెరుగుదలకు కారణమవుతుంది. కాలేయం పనితీరు తగ్గినప్పుడు శరీరంలో హార్మోన్ల సమతుల్యత ఏర్పడుతుంది. ఫలితంగా రొమ్ము పరిమాణం పెరుగుతుంది.

# పచ్చి కొబ్బరితో పుట్టేడు లాభాలు తెలిస్తే ముక్క కూడా వదిలిపెట్టరు













కొబ్బరి ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు. పచ్చి కొబ్బరిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అనేక వ్యాధులను దూరంగా ఉంచడంలో ఇది సహాయపడుతుంది. ప్రతి రోజూ ఉదయాన్నే కొబ్బరికాయ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. అంతే కాకుండా ఇది రోజంతా మనకు కావాల్సిన శక్తిని, ఆరోగ్యాన్ని అందిస్తుంది. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుతుంది. తరచుగా కొబ్బరి తినడం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. కొబ్బరిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది మీ జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. ఉదయాన్నే కొబ్బరిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే కొబ్బరిని తినడం వల్ల పేగులను ఇది శుభ్రపరుస్తుంది. శరీరం నుండి పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగిస్తుంది. అందువల్ల, జీర్ణ సమస్యలతో బాధపడేవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొబ్బరిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది మీ జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. ఉదయాన్నే కొబ్బరిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే కొబ్బరిని తినడం వల్ల పేగులను ఇది శుభ్రపరుస్తుంది. శరీరం నుండి పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగిస్తుంది. అందువల్ల, జీర్ణ సమస్యలతో బాధపడేవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**1 / 5**

కొబ్బరిలో సహజ చక్కెరలు, కొవ్వులు ఉంటాయి. ఇవి మన శరీరానికి త్వరగా శక్తిని అందిస్తాయి. మీరు ఉదయాన్నే కొబ్బరిని తింటే, అది రోజంతా శారీరక, మానసిక కార్యకలాపాలకు అవసరమైన శక్తిని అందిస్తుంది. ఇది నేచురల్ ఎనర్జీ బూస్టర్ లాగా పనిచేస్తుంది. కొబ్బరిలో సహజ చక్కెరలు, కొవ్వులు ఉంటాయి. ఇవి మన శరీరానికి త్వరగా శక్తిని అందిస్తాయి. మీరు ఉదయాన్నే కొబ్బరిని తింటే, అది రోజంతా శారీరక, మానసిక కార్యకలాపాలకు అవసరమైన శక్తిని అందిస్తుంది. ఇది నేచురల్ ఎనర్జీ బూస్టర్ లాగా పనిచేస్తుంది.

**2 / 5**

కొబ్బరిలో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఉదయాన్నే పరగడుపున కొబ్బరిని తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది జలుబు, వైరల్ ఇన్ఫెక్షన్లతో పాటు ఇతర వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఇందులో ఉండే లారిక్ యాసిడ్ ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తిని శరీరానికి అందిస్తుంది. కొబ్బరిలో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఉదయాన్నే పరగడుపున కొబ్బరిని తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది జలుబు, వైరల్ ఇన్ఫెక్షన్లతో పాటు ఇతర వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఇందులో ఉండే లారిక్ యాసిడ్ ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తిని శరీరానికి అందిస్తుంది.

**3 / 5**

బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి ఉదయాన్నే పచ్చి కొబ్బరి తినడం వల్ల ప్రయోజనం ఉంటుంది. కొబ్బరిలో ఉండే కొవ్వు ఆమ్లాలు జీవక్రియను ప్రోత్సహిస్తాయి. దీని కారణంగా శరీరంలోని కొవ్వు త్వరగా కాలిపోతుంది. అలాగే కొబ్బరిని తింటే ఎక్కువ సమయం పాటు కడుపు నిండుగా ఉంటుంది. దీని వల్ల ఆకలి తగ్గుతుంది. అయితే, తరచుగా తినడం వల్ల కూడా కొబ్బరి బరువు పెరగడానికి ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి ఉదయాన్నే పచ్చి కొబ్బరి తినడం వల్ల ప్రయోజనం ఉంటుంది. కొబ్బరిలో ఉండే కొవ్వు ఆమ్లాలు జీవక్రియను ప్రోత్సహిస్తాయి. దీని కారణంగా శరీరంలోని కొవ్వు త్వరగా కాలిపోతుంది. అలాగే కొబ్బరిని తింటే ఎక్కువ సమయం పాటు కడుపు నిండుగా ఉంటుంది. దీని వల్ల ఆకలి తగ్గుతుంది. అయితే, తరచుగా తినడం వల్ల కూడా కొబ్బరి బరువు పెరగడానికి ఉపయోగపడుతుంది.

**4 / 5**

కొబ్బరిని తీసుకోవడం అంతర్గత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా చర్మం, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. కొబ్బరిలో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా, మెరుస్తూ ఉంటాయి. ఉదయాన్నే కొబ్బరిని తినడం వల్ల శరీరానికి అవసరమైన తేమ అందుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. ఇది జుట్టుకు పోషణనిచ్చి వాటిని బలంగా, మెరిసేలా చేస్తుంది. కొబ్బరిని తీసుకోవడం అంతర్గత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా చర్మం, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. కొబ్బరిలో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా, మెరుస్తూ ఉంటాయి. ఉదయాన్నే కొబ్బరిని తినడం వల్ల శరీరానికి అవసరమైన తేమ అందుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. ఇది జుట్టుకు పోషణనిచ్చి వాటిని బలంగా, మెరిసేలా చేస్తుంది.

# రోజుకి ఎన్ని ఎండు ద్రాక్ష తినాలి అతిగా తింటే అనర్థాలే సుమీ



ఎండుద్రాక్ష కూడా ఒక డ్రై ఫ్రూట్. ఇది రుచిలో రుచికరమైనదే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా చలికాలంలో దీని వినియోగం అనేక రకాల వ్యాధులను నివారిస్తుంది. ఎండుద్రాక్షలో ఐరన్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, విటమిన్ %దీ%-6 వంటి పోషకాలు ఇందులో పుష్కలంగా నిండివున్నాయి. అయితే ఒక రోజులో ఎన్ని ఎండుద్రాక్ష తీసుకోవాలి.. దాంతో కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..శరీరం శక్తి హీనంగా ఉన్నవారికి ఎండుద్రాక్ష ఎంతో చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి శక్తిని అందించడంతో పాటు ఎముకలకు బలం చేకూరుస్తుంది. అయితే, ఎండు ద్రాక్షను రాత్రంతా నీళ్లలో నానబెట్టి, ఉదయాన్నే తింటే రెట్టింపు ప్రయోజనాలు కలుగుతాయి. ఇది శరీరంలో యాంటీఆక్సిడెంట్ స్థాయిని పెంచుతుంది. ఎండుద్రాక్ష ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, పరిమిత పరిమాణంలో ఏదైనా తినడం దాని ప్రయోజనాలను మాత్రమే ఇస్తుంది. ఏదైనా అతిగా తీసుకోవడం వల్ల మీకు హాని కలుగుతుంది. ఎండుద్రాక్షలో చక్కెర, కేలరీల పరిమాణం చాలా ఎక్కువ. అటువంటి పరిస్థితిలో అధికంగా తినడం వల్ల కేలరీల తీసుకోవడం పెరుగుతుంది. రోజుకు 30 నుంచి 60 గ్రాముల ఎండుద్రాక్ష మాత్రమే తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అంతకు మించి తినడం వల్ల సమస్యలు వస్తాయి. ఎండుద్రాక్ష తీసుకోవడం మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. మలబద్ధకం సమస్య ఉన్నవారు దీన్ని తీసుకోవడం ద్వారా మీ సమస్య పరిష్కారమవుతుంది. అయితే వేడి పాలతో కలిపి తింటే మేలు జరుగుతుంది. బరువు చాలా తక్కువగా ఉండి, బరువు పెరగాలని ప్రయత్నిస్తున్నవారికి ఎండుద్రాక్ష తీసుకోవడం వల్ల మేలు జరుగుతుంది. తగినంత మొత్తంలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ ఇందులో లభిస్తాయి. ఇది బలాన్ని అందించడమే కాకుండా, దానిలోని మూలకాలు బరువును పెంచడంలో సహాయపడతాయి. ఎండుద్రాక్షలో తగినంత మొత్తంలో ఇనుము లభిస్తుంది. రక్తం ఏర్పడటానికి అవసరమైన విటమిన్ బి కాంప్లెక్స్ అవసరం. ఎండుద్రాక్షలో విటమిన్ బి కాంప్లెక్స్ తగినంత మొత్తంలో ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, రక్తహీనత విషయంలో ఎండుద్రాక్ష తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

# లోన్ ఈఎంఐలు ఎంత తగ్గుతాయ్? ఆర్బీఐ ప్రకటన ప్రభావం ఎలా ఉంటుంది

పర్సనల్ ఫైనాన్స్, రెపో రేట్, ఈఎంఐ, లోన్స్పాటో

కీలక వడ్డీ రేట్ల సవరణ ప్రకటన సందర్భంగా పావు శాతం వడ్డీని తగ్గిస్తున్నట్టు భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రకటించింది.

ఇటీవల బడ్జెట్లో కూడా రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని ఆర్థిక మంత్రి ప్రకటించారు.

దీంతో ముఖ్యంగా ఉద్యోగస్తులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని చెబుతున్నారు.

మెల్లిగా చతికిలబడుతున్న ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేందుకు కేంద్రం ఈ డబుల్ బూస్టర్ డోస్ ఇచ్చినట్లుగా భావిస్తున్నారు.

పావు శాతం తగ్గింపు చిన్నగా అనిపించినప్పటికీ, ఇది ఇచ్చే మల్టిప్లయర్ ఎఫెక్ట్ మాత్రం దేశ ఆర్థిక వ్యవస్థపై స్పష్టంగా ఉంటుంది.

ఇకపై కూడా వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశాలు ఉన్న తరుణంలో రుణగ్రహీతలకు ఎంతోకొంత మేలు కచ్చితంగా జరిగే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## వడ్డీ రేట్లు ఎందుకు తగ్గుతాయి?



ఆర్బీఐ గవర్నర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన సంజీవ్ మల్హోత్రాకు ఇది మొదటి మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్. ఈ సమావేశంలో ఆయన రెపో రేటును 6.50 నుంచి 6.25 శాతానికి తగ్గించినట్టు వెల్లడించారు.ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులు ఆర్బీఐ దగ్గర తీసుకునే రుణానికి చెల్లించే రేటును రెపో రేటు అంటారు.ఇది చాలా కీలకమైన అంశం. ఇందులో హెచ్చుతగ్గులు బ్యాంకింగ్ రంగంపైన ప్రభావం చూపిస్తాయి. రెపో రేటు పెరిగినప్పుడల్లా వడ్డీ రేట్లు ఎలా పెరుగుతాయో, తగ్గినప్పుడు కూడా ఆ ప్రభావం వడ్డీ రేట్లపై ఉంటుంది.దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు, ద్రవ్యోల్బణం, బ్యాంకుల దగ్గర నగదు లిక్విడిటీ వంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మానిటరీ పాలసీ కమిటీలో ఉండే ఆరుగురు సభ్యుల బృందం నిర్ణయం తీసుకుంటుంది. ఈ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించే ఆర్బీఐ గవర్నర్ ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తారు.2023-24 ఆర్థిక ఏడాదిలో 8.2 శాతంగా ఉన్న జీడీపీ వృద్ధి రేటు గత కొన్ని త్రైమాసికాల నుంచి మందగిస్తూ వచ్చింది. 2024-2025 ఏడాదిలో వృద్ధి రేటు కేవలం 6.4 శాతానికి మాత్రమే పరిమితం కావొచ్చునేది ప్రభుత్వ అంచనా. ఇది నాలుగేళ్ల కనిష్ఠ స్థాయి.ద్రవ్యోల్బణం కూడా పెరుగుతూ ఉండడంతో సామాన్యులకు ఊపిరాడని స్థితి నెలకొంది. దీంతో దేశీయంగా ప్రజల కొనుగోలు సామర్థ్యంలో కూడా అనూహ్య మార్పులు వచ్చాయి. ముఖ్యంగా మెట్రో నగరాలు, పట్టణాల్లో ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతూ వస్తోంది. టూ వీలర్, ఫోర్ వీలర్ అమ్మకాలు, ఎఫ్ఎంసీజీ కంపెనీల ఉత్పత్తుల అమ్మకాలు, కంపెనీల లాభదాయకత వంటివన్నీ మెల్లిగా ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉందనే సంకేతాలను ఇస్తూ వస్తున్నాయి.అందుకే కేంద్ర బడ్జెట్లో ఐటీ శ్లాబ్స్ రిలీఫ్ ప్రకటిస్తే, ఆర్బీఐ ఇప్పుడు వడ్డీ రేట్లలో కోత విధించడంతో ప్రభుత్వ నిర్ణయానికి తన వంతు మద్దతును అందించినట్లైంది.

## రూ.12 లక్షల వరకు మినహాయింపు మధ్య తరగతి

## ప్రజలకు ఎంత వరకు ప్రయోజనం?

ఈ సమయంలో, వారిపై భారం పడింది ఐదేళ్లుగా పెరుగుతూ వచ్చిన వడ్డీ రేట్లు ఇప్పుడు తగ్గుముఖం పట్టబోతున్నాయి. 2019 ఫిబ్రవరిలో 6.25 శాతంగా ఉన్న వడ్డీ రేట్లు మెల్లిగా తగ్గుతూ 2020 మే నెల నాటికి 4 శాతానికి చేరాయి. ఈ రెండు దశాబ్దాల్లో ఇదే అత్యంత కనిష్ఠ వడ్డీ రేటు.అప్పటి నుంచి పెరుగుతూ వచ్చి 2023 ఫిబ్రవరి నాటికి 6.5 శాతానికి చేరి, అక్కడే ఉండిపోయాయి. ఈరోజు ఆర్బీఐ వడ్డీ




రేట్లను మళ్లీ పావు శాతం తగ్గించి 6.25 శాతానికి తీసుకొచ్చింది. దీంతో ఐదేళ్లుగా ఉపశమనం కోసం ఎదురుచూస్తున్న వాళ్లకు ఇది ఊరటనిచ్చింది.2020 మార్చి నుంచి 2022 జూన్ మధ్య బ్యాంకులు కూడా విపరీతమైన స్థాయిలో రుణాలను ఇచ్చాయి. వడ్డీ రేట్లు తక్కువగా ఉండడంతో జనం కూడా హౌసింగ్ లోన్లు తీసుకున్నారు. ఇక అప్పటి నుంచి పెరుగుతూ వచ్చిన రుణాలతో ఈ టైమ్‌లో ఇళ్లు కొన్నవాళ్లపై తీవ్రమైన భారం పడిందని నిస్సందేహంగా చెప్పొచ్చు.ఉదాహరణకు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో 2021 అక్టోబర్ - 2022 జూన్ మధ్యకాలంలో హౌసింగ్ లోన్ వడ్డీ రేటు 6.7 శాతంగా ఉండేది. ఆ తర్వాత పెరిగి ఇప్పుడు 9.2 శాతానికి చేరింది. నికరంగా 2.5 శాతం వడ్డీ రేట్ల పెంపుతో లోన్ తీసుకున్న వాళ్లపై తీవ్రమైన భారం పడింది.ఇరవై ఏళ్ల గరిష్ఠ టెన్యూర్ పెట్టుకున్న వాళ్లకు నెలనెలా రూ.5 వేల నుంచి రూ.6 వేల అదనపు భారం ఈఎంఐల రూపంలో పడింది.ఉదాహరణకు, రూ.50 లక్షల హౌసింగ్ లోన్‌ను 20 ఏళ్ల కాలపరిమితికి తీసుకుంటే.. వడ్డీ రేట్లు 7 నుంచి 9 శాతానికి పెరిగినప్పుడు ఎంత భారం పడిందో ఓ అంచనాగా ఇక్కడ చూడొచ్చు.

## హోమ్‌లోన్ వడ్డీ భారాన్ని తగ్గించుకోవడం ఎలా ?

## ఈఎంఐలు ఎంత తగ్గుతాయ్ ?

ఇప్పుడు హౌసింగ్ లోన్, పర్సనల్ లోన్ తీసుకున్న వాళ్లంతా ఆత్రుతగా ఎదురుచూసే అంశం తమ ఈఎంఐలపై పడే ప్రభావం.వడ్డీ రేటు తగ్గింది పావు శాతమే కదా అనుకోవచ్చు. కానీ, దీర్ఘ కాలంలో ఇది లక్షల రూపాయలను ఆదా చేస్తుంది. నెలవారీగా చూసుకుంటే రూ.600 నుంచి రూ.1200 వరకూ మాత్రమే తగ్గింది అనుకోవచ్చు. కానీ పదిహేనేళ్లు, ఇరవై ఏళ్ల కాలపరిమితి గల హౌసింగ్ లోన్ ఉన్నవాళ్లకు ఇది ఎంతో ప్రయోజనం కలిగించే అంశమే.20 ఏళ్ల పాటు చెల్లించే వడ్డీని కలిపి చూసుకుంటే ఆ ప్రభావం అర్థమవుతుంది.రూ.25 లక్షల గృహ రుణం తీసుకున్న వాళ్లకు సుమారు రూ.96 వేల వరకూ వాళ్ల టెన్యూర్‌లో కలిసొస్తుంది. అంటే, దాదాపు నాలుగైదు ఈఎంఐలు తగ్గినట్లే. (ఇవన్నీ ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఆధారంగా చేసిన గణాంకాలు).

## వడ్డీ రేట్లు

ఆర్బీఐ నిర్ణయంతో హౌసింగ్ లోన్లతో పాటు పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్ ఈఎంఐలు కూడా తగ్గబోతున్నాయి.అయితే, ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించిన తర్వాత బ్యాంకులు కూడా తగ్గిస్తేనే ఈ ప్రభావం



రుణగ్రహీతలపై ఉంటుంది. సాధారణంగా బ్యాంకులు రెపో రేటు ఆధారిత లోన్స్ ఇస్తుంటాయి కాబట్టి, తప్పనిసరిగా వడ్డీ రేట్లు తగ్గుతాయి.ఉదాహరణకు, ఆర్బీఐ రెపో రేట్ 6.75 శాతానికి, వాళ్ల మార్జిన్స్ 2.5 నుంచి 3.5 శాతం వరకూ జత చేర్చుకుని అడ్జస్టబుల్ హోమ్ లోన్ రేట్లుగా బ్యాంకులు చెబుతుంటాయి. ఇది ఫ్లోటింగ్ రేట్స్ వ్యవహారం. ఫిక్స్‌డ్ రేటును తీసుకుంటే రెండు, మూడేళ్ల పాటు ఇప్పుడున్న రేటు ఉంటుంది. తర్వాత మళ్లీ రెపో రేట్ ఆధారమైన అడ్జస్టబుల్ రేటుకే మారిపోతుందని గమనించాలి.ఇప్పుడు వడ్డీ రేట్లు తగ్గే సైకిల్ మళ్లీ మొదలైంది. మరో పావు శాతం లేదా అర శాతం వరకూ వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. రియల్ ఎస్టేట్, ఆటోమొబైల్ రంగాలకు ఊతమివ్వాలంటే వడ్డీ రేట్లు తగ్గించక తప్పని స్థితి.ఒకవేళ వడ్డీ రేట్లు తగ్గిస్తే, ద్రవ్యోల్బణం కూడా అదే స్థాయిలో పెరుగుతుంది. అయితే, ప్రస్తుతానికి వృద్ధి విషయంలో మాత్రమే ప్రభుత్వం దృష్టి సారిస్తోంది కాబట్టి ఆర్బీఐ ఆరు నెలల నుంచి ఏడాది కాలంలో మరో అర శాతం వరకూ గరిష్ఠంగా వడ్డీ రేట్లను తగ్గించవచ్చు.

## ఇప్పటికే లోన్ తీసుకున్నవాళ్లు ఏం చేయొచ్చు?

నెలవారీగా చెల్లించే ఈఎంఐ భారాన్ని తగ్గించుకోకుండా లోన్ కాల పరిమితి తగ్గించుకోండి. దీనివల్ల రుణం త్వరగా తీరిపోతుంది. అధిక శాతం మంది రూ.25 లక్షల నుంచి రూ.75 లక్షల వరకూ గరిష్ఠంగా రుణం పొందినవాళ్లే ఉంటారు. అందుకే నెలవారీ ఈఎంఐలో వందలు మిగుల్చుకునే బదులు, కాల పరిమితిని తగ్గించుకుంటే ఎక్కువ ప్రయోజనం పొందొచ్చు.బ్యాంకులను సంప్రదించి ఎంసీఎల్‌ఆర్ సైకిల్ ఆధారంగానే రేట్లు తగ్గాయా? లేదా ఏదైనా మార్పులకు అవకాశం ఉందా అనేది తెలుసుకోండి. మీ సిబిల్ స్కోర్ బాగుంటే వడ్డీ మరింత తగ్గుతుందేమో అడగండి.ఇతర బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మెరుగైన ఆఫర్ ఇస్తే లోన్ బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ చేసుకోవడంపై ఆలోచించండి. ఇదే సమయంలో ప్రాసెసింగ్ ఫీజు సహా ఇతర ఖర్చులపై అవగాహన పెంచుకోండి.

## లోన్ కోసం చూస్తున్న వాళ్లు ఏం చేయొచ్చు?

హౌసింగ్ లోన్ కోసం బ్యాంకులతో ఎంక్వైరీలు మొదలుపెట్టొచ్చు. వడ్డీ రేట్లు ఇంకా తగ్గే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఫ్లోటింగ్ ఇంట్రస్ట్ రేట్‌తో లోన్ తీసుకోవడం మంచిది.

## ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా వడ్డీ రేట్లు తగ్గుతాయ్

వడ్డీ రేట్లు తగ్గడం అంటే, మనం తీసుకునే రుణాలపై మాత్రమే కాదు, మనం చేసే డిపాజిట్లపై కూడా తగ్గుతాయని గమనించాలి. అందుకే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా ఆర్బీఐ నిర్ణయం ప్రభావం చూపుతుంది. డిపాజిట్లపై కూడా వడ్డీ పావు నుంచి అరశాతం వరకూ తగ్గే అవకాశం ఉంది.ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయాలనుకునేవారు గరిష్ఠ వడ్డీ రేట్ల దగ్గర చేసి, వడ్డీ రేటును లాక్ చేసుకోవచ్చు. బ్యాంకులు ఏ రేటు దగ్గర డిపాజిట్ తీసుకుంటాయో దాన్ని టెన్యూర్ పూర్తయ్యేంతవరకూ కొనసాగించాల్సి ఉంటుంది.ఇన్వెస్ట్ చేసే ఆలోచన ఉన్న వాళ్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బాండ్లు, కార్పొరేట్ బాండ్ల వంటివి పరిశీలించొచ్చు. ఏ పెట్టుబడిలో ఎంత రిస్క్ ఉంది, ఎంత ప్రయోజనం ఉంది అనే అంశాలపై అవగాహన పెంచుకోవాలి. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ బ్యాంకేతర సంస్థల్లో డిపాజిట్లు పెట్టేముందు మరింత జాగ్రత్తగా చెక్ చేసుకోవాలి.

# రూ.12 లక్షల వరకు మినహాయింపు మధ్య తరగతి ప్రజలకు ఎంత వరకు ప్రయోజనం?

12 లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండబోదని ఆర్థిక మంత్రి ప్రకటించారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం ప్రకటించిన పన్ను నిబంధనల్లో మార్పులు మధ్య తరగతి ప్రజలకు కొంత ఊరట కల్పించాయని చెబుతున్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం తన బడ్జెట్ ప్రసంగంలో ఆదాయపు పన్ను కొత్త శ్లాబ్‌లను ప్రకటించారు.ఇందులో 12 లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండబోదని ఆర్థిక మంత్రి ప్రకటించారు. జీతభత్యాలకు ఈ పరిమితిని రూ.12 లక్షల 75 వేలకు పెంచుతున్నట్లు చెప్పారు.

### మధ్య తరగతికి ఎంత ప్రయోజనం?

భారతదేశంలో మధ్య తరగతి అంటే వార్షిక ఆదాయం రూ. 5లక్షలు- 30 లక్షల వరకు (2020-21 ధరల ఆధారంగా) ఉన్న వారని అర్థం.పీపుల్స్ రీసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ ప్రకారం.. ప్రస్తుతం (2025) దేశ జనాభాలో 40 శాతం మంది





మధ్య తరగతిలో ఉన్నారు. 2016లో ఇది 26 శాతం ఉంది.భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం డిమాండ్ కొరత ఎదుర్కొంటోంది. వస్తు, సేవలను ఎక్కువగా వినియోగించే మధ్యతరగతి వారి చేతిలో డబ్బులు లేకపోవడంతో కొనుగోలు శక్తి దెబ్బతిని, ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ తగ్గిపోయింది. వినియోగంలో తగ్గుదలతో కంపెనీలు ఉత్పత్తిని పెంచడం లేదు, కొత్త పెట్టుబడులు పెట్టడం లేదు. ఇది ఆర్థిక వృద్ధిపై ప్రభావం చూపుతోంది.2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వృద్ధి రేటు 6.4 శాతం. గత నాలుగేళ్లలో ఇది అతి తక్కువ వృద్ధి. ఆర్థిక సర్వే 6.3 నుంచి 6.8 శాతం వృద్ధిని అంచనా వేస్తోంది. దీనిని మందగమనానికి సంకేతంగా పరిగణిస్తున్నారు.2047 నాటికి 'అభివృద్ధి చెందిన భారతదేశం' (ఇది మోదీ ప్రభుత్వ లక్ష్యం) లక్ష్యాన్ని చేరుకోవాలంటే కనీసం 8 శాతం నిరంతర వృద్ధి అవసరం.

### ఆర్థిక వ్యవస్థకు ఎలా ప్రయోజనం?

మధ్యతరగతికి మరింతగా ఆదాయపు పన్ను మినహాయింపు ఇస్తే డిమాండ్ పెరుగుతుందని, ఇది ఆర్థిక వ్యవస్థను మళ్లీ వేగంగా కదిలించేలా చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు.వినియోగదారులపై అధ్యయనం చేసే ఆర్థికవేత్త రాజేశ్ శుక్లా మాట్లాడుతూ.."దిగువ మధ్యతరగతి ప్రజలు ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పన్ను శ్లాబ్ ద్వారా ఆదాయపు పన్ను చెల్లింపుదారులు ఏటా రూ.70 నుంచి 80 వేలు పొందడం పెద్ద విషయం. ఈ డబ్బు వినియోగానికి బదులుగా పొదుపులోకి వెళ్లినా మంచి ప్రయోజనమే. ఎందుకంటే ఆ పొదుపు అంతిమంగా వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది" అని అన్నారు."మధ్యతరగతి వారే వినియోగదారులు, ఉద్యోగులు, యజమానులు. డ్రైవర్లు, గృహ, ఇతర సహాయకుల సేవలనూ వారు తీసుకుంటారు. అందువల్ల, వారి చేతుల్లో ఆదా అయిన అదనపు డబ్బు ఈ సర్వీసులు అందించిన వారి దగ్గరికి వస్తుంది. తర్వాత ఈ డబ్బు మార్కెట్‌లోకి వస్తుంది. కాబట్టి, ఆదాయపు పన్నులో మరింత మినహాయింపు ఇచ్చే ప్రక్రియ మధ్యతరగతి, దేశ ఆర్థిక వ్యవస్థకు ఉపశమనం కలిగిస్తుంది" అని రాజేశ్ శుక్లా అన్నారు.అయితే మధ్యతరగతి ప్రజల జేబులకు ఉపశమనం కలిగించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను పెంచే ప్రభుత్వ వ్యూహాన్ని కొందరు నిపుణులు విమర్శిస్తున్నారు.మధ్యతరగతి ప్రజలకు ప్రత్యక్ష పన్ను మినహాయింపు ఇవ్వడం కంటే పరోక్ష పన్ను రేట్లను తగ్గిస్తే డిమాండ్‌ను పెంచడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో మాల్కం ఆదిశేషయ్య చైర్ ప్రొఫెసర్, ప్రముఖ ఆర్థికవేత్త అరుణ్ కుమార్ చెప్పారు.పేద వినియోగదారుడు కూడా పరోక్షంగా పన్ను చెల్లించాల్సి వస్తోందని ఆయన చెప్పారు. దేశంలో చాలా వస్తువులు, సేవలపై విధించే పరోక్ష పన్ను రేట్లు 28 శాతం వరకు ఉన్నాయన్నారు.అరుణ్ కుమార్ మాట్లాడుతూ "సుమారు 140 కోట్ల జనాభాలో 9.5 కోట్ల మంది మాత్రమే ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేస్తున్నారు. వారిలో 6 కోట్ల మంది జీరో రిటర్న్‌లు దాఖలు చేస్తున్నారు. కాబట్టి కేవలం 3.5 కోట్ల మందికి మాత్రమే పన్ను మినహాయింపు మార్కెట్లో డిమాండ్‌ను అంతగా పెంచదు." అని అన్నారు."దిల్లీలో మధ్యతరగతి వర్గానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నందున మధ్యతరగతి వర్గాలకు ఆదాయపు పన్ను రాయితీ కల్పించే దిశగా ప్రభుత్వం ఇలా చేసింది" అని అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారు.

### 'పరోక్ష పన్నులో ఉపశమనం ఇవ్వాలి'

దేశంలో జీఎస్టీ వసూళ్లు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అంటే పరోక్ష పన్నుల ద్వారా ప్రజల జేబుల నుంచి ప్రభుత్వానికి మరింత సొమ్ము చేరుకుంటోంది. 2023 డిసెంబర్‌తో పోలిస్తే 2024 డిసెంబర్‌లో 7.3 శాతం పెరిగి రూ.1.77 లక్షల కోట్లకు చేరుకుంది.జీఎస్టీ రూపంలో అధిక పరోక్ష పన్ను ప్రభావం సాధారణ వినియోగదారుల వినియోగ సామర్థ్యాన్ని తగ్గిస్తోందని నిపుణులు భావిస్తున్నారు. అంటే, పెరుగుతున్న ధరల కారణంగా వినియోగదారులు తక్కువ వస్తువులను కొనుగోలు చేస్తున్నారు.దేశంలో చాలా వినియోగ వస్తువులు, సేవలపై జీఎస్టీ రేటు 18 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఉంది. దీంతో ఈ వస్తువులు ఖరీదైనవిగా మారుతున్నాయి. నిత్యవసర వస్తువుల అమ్మకాలపై ప్రభావం పడుతోంది.ఆర్థిక వ్యవస్థలో ఉపాధి కల్పించే అవకాశం ఉన్న రంగాల్లో ప్రభుత్వం పెట్టుబడులను పెంచాలని అరుణ్ కుమార్ సూచిస్తున్నారు."వీటిలో గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం వంటి రంగాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో గృహనిర్మాణం, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి పెట్టుబడి పెట్టాలి. అప్పుడే ప్రజలకు డబ్బు అందుతుంది. సామాన్యుల చేతుల్లో ఆదా చేసిన ఈ డబ్బు మార్కెట్లోకి వచ్చి డిమాండ్‌ను పెంచుతుంది. ఆర్థిక వ్యవస్థ ఊపందుకుంటుంది. మధ్యతరగతికి ఉపశమనం ఇవ్వడం వల్ల సమస్య పరిష్కారం కాదు" అని అరుణ్ కుమార్ వివరించారు.



# ఒక్క రోజే బ్రేక్.. మళ్లీ పైకి లేచిన పసిడి!



దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుదల బాట పట్టాయి. క్రితం రోజున పెరుగుదలకు బ్రేకిచ్చిన పసిడి ధరలు నేడు స్వల్పంగా పెరిగాయి. బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, నగల మార్కెట్‌లతో సహా అనేక అంతర్జాతీయ కారకాలపై ఆధారపడి ఉంటాయి. నేటి బంగారం ధరలు ఏయే ప్రాంతాల్లో ఎలా ఉన్నాయనేది ఈ కథనంలో తెలుసుకుందాం.

### తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 79,450, 24 క్యారెట్ల పసిడి రేటు రూ. 86,670 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.150, రూ.160 చొప్పున పెరిగాయి.

### ఇతర ప్రాంతాల్లో..

దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.86,820 వద్ద, 22 క్యారెట్ల పసిడి ధర రూ.79,960 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.160, రూ.150 చొప్పున పెరిగాయి.చెన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 79,450 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 86,670 వద్ద కొనసాగుతున్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.150, రూ.160 చొప్పున పెరిగాయి. బెంగళూరు, ముంబై ప్రాంతాల్లోనూ ఇవే ధరలు ఉన్నాయి.

### వెండి ధరలు

దేశవ్యాప్తంగా వెండి ధరల్లో నేడు ఎలాంటి కదలిక లేదు. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి కేజీ ధర రూ.1,07,000 వద్ద, ఢిల్లీలో రూ. 99,500 వద్ద నిలకడగా కొనసాగుతున్నాయి.

# ఎల్ఐసీకి మంచి లాభాలు.. ఎగిసిన రాబడి

బీమా రంగ పీఎస్‌యూ దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(%లా×జ%) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్ డిసెంబర్‌లో కన్సాలిడేటెడ్ నికర లాభం 17 శాతం ఎగసి రూ. 11,056 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ. 9,444 కోట్లు మాత్రమే ఆర్జించింది. అయితే నికర ప్రీమియం ఆదాయం రూ. 1,17,017 కోట్ల నుంచి రూ. 1,06,891 కోట్లకు క్షీణించింది.ఈ బాటలో మొత్తం ఆదాయం సైతం రూ. 2,12,447 కోట్ల నుంచి రూ. 2,01,994 కోట్లకు వెనకడుగు వేసింది. నిర్వహణా వ్యయాలు రూ. 18,194 కోట్ల నుంచి రూ. 14,416 కోట్లకు తగ్గాయి. నిర్వహణలోని ఆస్తులు(ఏయూఎం) 2024 డిసెంబర్‌కల్లా 10 శాతం బలపడి రూ. 54,77,651 కోట్లను తాకాయి. బీమా సఖి యోజన పథకంలో భాగంగా ఇప్పటివరకూ 1.25 లక్షల మంది మహిళలు రిజిస్టరైనట్లు ఎల్ఐసీ ఎండీ, సీఈవో సిద్ధార్థ మొహంతీ వెల్లడించారు. బీమా సఖిగా 70,000 మంది ఎంపికైనట్లు తెలియజేశారు. ఫలితాల నేపథ్యంలో ఎల్ఐసీ షేరు ఎన్ఎస్ఈలో 2 శాతం క్షీణించి రూ. 811 వద్ద ముగిసింది.

### ఫోర్టిస్ హెల్త్‌కేర్ లాభం జూమ్

దేశవ్యాప్తంగా ఆస్పత్రులు నిర్వహిస్తున్న ఫోర్టిస్ హెల్త్‌కేర్ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఆకర్షణీయమైన పనితీరు చూపించింది. నికర లాభం క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చిచూసినప్పుడు 89 శాతం పెరిగి రూ.254 కోట్లకు చేరింది. క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.134 కోట్లుగా ఉండడం గమనార్హం. బెంగళూరులోని రిచ్‌మండ్ రోడ్ హాస్పిటల్‌ను విక్రయించడం రూపంలో వచ్చిన రూ.23.5 కోట్లు కూడా లాభాల్లో కలిసి ఉన్నట్టు సంస్థ తెలిపింది.ఆదాయం ఇదే కాలంలో రూ.1,680 కోట్ల నుంచి రూ.1,928 కోట్లకు చేరింది. వ్యయాలు సైతం రూ.1,515 కోట్ల నుంచి రూ.1,696 కోట్లకు పెరిగిపోయాయి. "క్యూ3లోనూ సానుకూల పనితీరును కొనసాగించాం. మా కన్సాలిడేటెడ్ ఆదాయంలో ఆస్పత్రుల వ్యాపారం 84 శాతం సమకూర్చింది"అని ఫోర్టిస్ హెల్త్‌కేర్ ఎండీ, సీఈవో అశుతోష్ రఘువంశీ తెలిపారు. ఆంకాలజీ, న్యూరోసైన్సెస్, కార్డియాక్ సైన్సెస్, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఆర్థోపెడిక్స్, రీనల్‌సైన్సెస్‌తో కూడిన స్పెషాలిటీ విభాగం నుంచే 62 శాతం ఆదాయం వచ్చినట్టు చెప్పారు. ఫలితాల నేపథ్యంలో ఎన్ఎస్సీలో ఈ షేరు 0.8% నష్టపోయి రూ.646 వద్ద ముగిసింది.

# ఓపెన్‌గా చెప్పిన స్టార్ హీరోయిన్



ఇండస్ట్రీని వేధిస్తున్న సమస్యల్లో క్యాస్టింగ్ కౌచ్ ఒకటి.. అన్ని రంగాల్లో ఈ సమస్య ఉన్న ఇండస్ట్రీ కావడంతో కాస్త ఎక్కువగా వార్తల్లో వినిపిస్తుంది. హీరోయిన్స్ ఇప్పటికే చాలా మంది క్యాస్టింగ్ కౌచ్ గురించి, తమకు ఎదురైన చేదు అనుభవాల గురించి మాట్లాడరు. అంతే కాదు కొంతమంది స్టార్ హీరోల మీద, నిర్మాతల మీద కూడా రోపణలు చేశారు. చిన్న చిన్న నటుల దగ్గర నుంచి పెద్ద పెద్ద స్టార్స్ వరకు తాము ఎదుర్కొన్న లైంగిక వేధింపుల గురించి బయట పెట్టారు. వారిలానే ఓ స్టార్ హీరోయిన్ కూడా అదే సమస్య ఎదుర్కొంది. అంతే కాదు రాజీకి ఒప్పుకోలేదని ఆఫర్స్ కూడా లేకుండా పోయాయి అని ఎమోషనల్ అయ్యింది. ఇండస్ట్రీలో ఆమె ఒకప్పుడు హాట్ బ్యూటీగా మంచి క్రేజ్ తెచ్చుకుంది. తన అందాలతో ఇండస్ట్రీని ఊపేసింది. కానీ ఇప్పుడు ఆఫర్స్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఎదురైంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.. ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ ఇప్పుడు ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. వారిలో ఈ హీరోయిన్ ఒకరు. ఆమెకు ఎంతో మంది ఫ్యాన్స్ ఉన్నారు. బోల్డ్ నెస్ కు కేరాఫ్ అడ్రస్ ఆమె.. ఇంతకూ ఆమె ఎవరంటే.. చాలా మంది ఫేవరేట్ హీరోయిన్స్‌లో మల్లికా షెరావత్ ఒకరు. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణించింది ఈ చిన్నది. పెద్ద పెద్ద స్టార్ హీరోయిన్స్ ను కూడా బీట్ చేసింది ఈ చిన్నది. ఎంతో మంది స్టార్ హీరోల ల్లో నటించింది. అలాగే హాలీవుడ్ లోనూ నటించింది మల్లికా షెరావత్. మల్లికా షెరావత్ లతో పాటు వ్యక్తిగత విషయాల వల్ల వార్తల్లో ఎక్కువగా నిలిచింది. చాలా మంది స్టార్ హీరోలతో మల్లికా షెరావత్ డేటింగ్ చేసిందన్న అప్పట్లో తెగ వైరల్ అయ్యాయి. ఇక ఇప్పుడు మల్లికా షెరావత్ లకు దూరంగా ఉంటుంది. ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడిపేస్తోంది. గతంలో మల్లికా షెరావత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. చాలా మంది హీరోలు నన్ను రాత్రి సమయంలో కలవాలి అని అడిగేవారు. అయినా నేను ఎందుకు రాత్రి సమయంలో వెళ్ళాలి. ల్లో బోల్డ్ గా నటించినంత మాత్రానా నేను ఆ హీరోలు చెప్పినట్టు వినాలా..? రాత్రి సమయంలో రమ్మని నన్ను చాలా ఇబ్బంది పెట్టారు. పెద్ద హీరోలతో రాజీకి ఒప్పుకోకపోవడంతో ప్రస్తుతం నా చేతిలో లు లేకుండా పోయాయి అని అన్నారు మల్లికా షెరావత్. నేను ఆ టైప్ కాదు. నేను తెరపై బోల్డ్ సన్నివేశాల్లో నటించానని.. హీరోల చెప్పిందల్లా చేయడాన్ని నేను ఎప్పుడూ అంగీకరించలేను అంటూ మల్లికా చెప్పింది. ఇప్పుడు ఈ కామెంట్స్ వైరల్ గా మారాయి.


# అమ్మడి వయ్యారాలు కుర్రాళ్ళు ఫిదా



కావ్య థాపర్.. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన ఈ చిన్నది. కావ్య ప్రధానంగా తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటిస్తుంది. 2013లో "తత్కాల్" అనే హిందీ లఘు చిత్రంతో తన కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత పతంజలి, మేక్‌మైట్రిప్, కోహినూర్ వంటి పలు ప్రకటనల్లో నటించింది. కావ్య థాపర్.. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన ఈ చిన్నది. కావ్య ప్రధానంగా తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటిస్తుంది. 2013లో "తత్కాల్" అనే హిందీ లఘు చిత్రంతో తన కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత పతంజలి, మేక్‌మైట్రిప్, కోహినూర్ వంటి పలు ప్రకటనల్లో నటించింది. 2018లో "ఈ మాయ పేరేమిటో" చిత్రంతో తెలుగు రంగంలో అడుగుపెట్టింది, ఇది ఆమె తొలి తెలుగు చిత్రం. ఆతర్వాత 2019లో "మార్కెట్ రాజా ' అనే తమిళ చిత్రంతో తమిళ రంగంలోకి ప్రవేశించింది. వీటితోపాటు 2022లో "మిడిల్ క్లాస్ లవ్" చిత్రంతో హిందీ ల్లో అడుగుపెట్టింది. "ఏక్ మినీ కథ" (2021), "పిచ్చైక్కారన్ 2" (2023), "ఈగల్" (2024), "విశ్వం" (2024) ల్లో నటించి ఆకట్టుకుంది. "ఈగల్" ఆమె అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇటీవల రామ్ పోతినేని హీరోగా నటించిన డబుల్ ఇస్మార్ట్ లో నటించింది. ఈ కూడా కావ్య థాపర్ కు సక్సెస్ అందించలేదు. అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఈ చిన్నదానికి సాలిడ్ హిట్ మాత్రం దక్కడం లేదు. డబుల్ ఇస్మార్ట్ తర్వాత కావ్యకు అనుకున్నంతగా ఆఫర్స్ రావడం లేదు. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో ఫుల్ బిజీగా ఉంది. ఈ బ్యూటీ రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం విదేశాల్లో విహరిస్తోంది ఈ చిన్నది. అక్కడి నుంచి కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ భామ.

## వీరమల్లు పరాక్రమం చూపించేది జూన్‌లోనా..

# కొత్త రిలీజ్ డేట్‌పై ఆసక్తికర చర్చ



రాజకీయాలలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ సినిమాలు చేయడం పూర్తిగా తగ్గించేశారు. ఆయన ఎప్పుడో కమిటైన హరిహర వీరమల్లు చిత్రం పూర్తి చేసి త్వరగా ప్రేక్షకుల ముందుకు తేవాలని అనుకున్నా కూడా అది కుదరడం లేదు. రిలీజ్ డేట్ చెప్పడం%ొ%సడెన్ గా వాయిదా వేయడం గత ఏడాదిగా చూస్తూనే ఉన్నాం. దాదాపు 12 సార్లు మూవీ రిలీజ్ వాయిదా పడింది. చివరిగా మే 9న రిలీజ్ అంటూ మరో తేదీ ప్రకటించారు. కానీ పవన్ అప్పటికి పూర్తి చేయాల్సిన పార్ట్ మిగిలిపోవడంతో చిత్రం తిరిగి వాయిదా పడింది. అయితే ఇటీవల చిత్రానికి సంబంధించి ఓ అప్‌డేట్ ఇచ్చారు. మూవీ షూటింగ్ పూర్తైందని తెలిపారు. దీంతో అందరు మూవీ జూన్‌లో వస్తుందేమో అని అనుకుంటున్నారు. తాజాగా హరిహర వీరమల్లు రిలీజ్ డేట్‌కి సంబంధించిన ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఈ మూవీ జూన్ 12 రిలీజ్ కానున్నట్లు టికెట్స్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో తెలిపింది. దీనికి సంబంధించి ఓ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఇదే రిలీజ్ డేట్ అంటూ పవన్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ కూడా ఫిక్స్ చేసేస్తున్నారు. మరి ఇది నిజమా? అబద్ధామా? అన్నది తేల్చా ల్సింది మేకర్స్. వాళ్లు అధికారికంగా ఇంకా ఎలాంటి రిలీజ్ డేట్ ప్రకటించలేదు. మరి ఈ తేదీ విషయంలో మేకర్స్ ఆలోచన చేస్తున్నట్లుగా లీక్ రావడంతో బుక్ మై షో ఇలా ప్రకటించి ఉంటుందా అనే దానిపై క్లారిటీ రావలసి ఉంది. అయితే ప్రస్తుతం సినిమాకి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. చిత్రీకరణ పూర్తయినంత వరకూ సీజీ పూర్తయింది. బ్లాక్ బస్టర్ సాంగ్స్, అదిరిపోయే ట్రైలర్ త్వరలోనే విడుదల కానున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చిత్రానికి సంబంధించి విడుదలైన లుక్స్, సింగిల్స్ ఆకట్టుకుంటున్నాయి.పవన్ సరసన నిధి అగర్వాల్ జంటగా నటిస్తుండగా.. బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు కీలక పాత్రలు పోషించారు.




# ఈ ఇద్దరి సౌత్ హీరోయిన్స్ రూటే సపరేటు..

సౌత్ నుంచి బాలీవుడ్ మీద ఫోకస్ చేస్తున్న స్టార్స్ అక్కడ స్పెషల్‌గా పీఆర్‌ను మెయిన్‌టైన్ చేస్తున్నారు. ముఖ్యంగా నార్త్ మీడియాలో రెగ్యులర్‌గా కనిపించాలంటే సరైన పీఆర్ ఉంటేనే సాధ్యమని ఫీల్ అవుతున్నారు. హీరోయిన్ల విషయంలో అయితే ఈ కల్చర్ మరీ ఎక్కువగా కనిపిస్తోంది. కానీ కొంత మంది బ్యూటీస్ మాత్రం మాకీ పీఆర్ పబ్లిసిటీ అవసరం లేదని తెగేసి చెబుతున్నారు. రంగంలో టాలెంట్‌తో పాటు సెల్ఫ్ ప్రమోషన్ కూడా చాలా అవసరం. అందుకే టాప్ స్టార్స్ కూడా సొంత పీఆర్ టీమ్‌ను మెయిన్‌టైన్ చేస్తుంటారు. తమ ప్రతీ మూవ్‌ను ఫ్యాన్స్‌కు రీచ్ అయ్యేలా స్ట్రాటజీస్ ప్లాన్ చేస్తారు. సౌత్ నుంచి నార్త్ ఎంట్రీ ఇచ్చిన హీరోలు, హీరోయిన్లు అందరూ ఇదే ఫార్ములాను ఫాలో అవుతారు.





ప్రజెంట్ బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్ట్స్ చేస్తున్న సాయి పల్లవి మాత్రం తనకు పీఆర్ కల్చర్ మీద నమ్మకం లేదంటున్నారు. గతంలో పీఆర్‌ను పెట్టుకోవాలని సన్నిహితులు సలహా ఇచ్చారని, కానీ తాను నో చెప్పానన్నారు. పీఆర్ పబ్లిసిటీ వల్ల అవకాశాలు వస్తాయన్న నమ్మకం తనకు లేదన్న రౌడీ బేబీ, ఆడియన్స్ రెగ్యులర్‌గా న్యూస్‌లో చూస్తూ ఉంటే వాళ్లకు బోర్ కొట్టేస్తానని సెటైర్ వేశారు సహజ నటి సాయి పల్లవి. సాయి పల్లవి మాత్రమే కాదు గతంలో ప్రియమణి కూడా ఇలాంటి కామెంట్సే చేశారు. నార్త్‌లో వరుస లు చేసినా.. మీడియాలో ప్రియమణి పెద్దగా కనిపించరు ఈ సీనియర్ స్టార్ హీరోయిన్. ఈ విషయం ఆమెనే స్వయంగా అడిగితే... పాపారాజీస్‌కు తాను డబ్బులు ఇవ్వనని అందుకే తాను ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉండనని అసలు సీక్రెట్ బయట పెట్టారు. మరి నిజంగానే కెరీర్ మీద పీఆర్ ఇన్‌ఫ్ల్యూయన్స్ ఉంటుందా..? ఉంటే ఏ స్థాయిలో ఉంటుంది..? ఈ విషయంలో ఎవరి ఆలోచన వారిది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332